


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 99 | గురువారం 09 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3


**నారా లోకేశ్ 87వ రోజు ప్రజాదర్బార్..**





# భవానీ పూర్‌లో మమత నామినేషన్

**భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు**

**నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి**

2లో

పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.





**టిడిపి సమావేశాల నిర్వహణలో**

# నిర్లక్ష్యం

2లో

**పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం**

**పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం**

**మంగళగిరి టిడిపి కార్యాలయంలో లోకేశ్**

కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా

## క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట



**ఇందిరాగాంధ్య మున్సిపల్ స్టేడియం అభివృద్ధి**

**మూడు దశల్లో 160 కోట్లతో అభివృద్ధి పనులు**

**క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

2లో

## నేడు వేమూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన...

ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా ఆయన రైతన్నలకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన భూముల రీ సర్వే ప్రక్రియ అనేక తప్పులతో గందరగోళంగా మారిందన్న



2లో

## గెలుస్తామో లేదో తెలియకపోయినా రాజకీయాల్లోకి వచ్చా

ఆంధ్ర యూనివర్శిటీ విద్యార్థులకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఏయూ మెగా కల్చరల్ ఫెస్ట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి గొప్ప చరిత్ర ఉందని.. భారతీయ వారసత్వ సంపదకు మంచి ఉదాహరణ

2లో





# రియల్ మోసం!

**చోద్యం చూస్తున్న అధికార గణం**

**ఎల్ఎఆర్ఎస్ కింద రెగ్యులరైజ్‌కు అవకాశం**

వ్యవసాయ భూములను భూమార్పిడి చేయకున్నా, చేసినట్లు చూపుతూ కొంద రు రియల్టర్లు అనధికారికంగా లేఅవుట్లు వేసి అమ్మేస్తున్నారు. పంచాయతీలు, ప్రభుత్వ ఖజానాకు లక్షల్లో ఆదాయానికి గండి కొడుతు న్నా అధికారులు చోద్యం చూస్తు న్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొంత మంది రియల్టర్లు ప్రభుత్వ, రెవెన్యూ స్థలాలను ఆక్రమించేసి ప్లాట్లుగా చేసి విక్రయాలు చేసి జేబులు నింపుకుంటున్నారు.

2లో


# రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పు

**భూ యజమానులకు భరోసా**

**1.12 కోట్ల మందికి పట్టా దారులకు పాస్ పుస్తకాలు**

**ప్రతి ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌకర్యం**

రాష్ట్రంలో భూ యజమానులకు, పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రెవెన్యూ శాఖపై జరిపిన సమీక్షలో సుమారు 75 లక్షల మందికి ప్రయోజనం చేకూరేలా పలు నిర్ణయాలు తీసుకున్నారు. భూములు విముక్తి నుంచి రిజిస్ట్రేషన్ల సరళీకరణ వరకు సీఎం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భూములు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 2027 మార్చి నాటికి రీసర్వే 2.0 పూర్తి చేసి, 1.12 కోట్ల మంది పట్టా దారులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. దీని వల్ల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.



2లో



## ఇరాన్‌లో పాలన మారింది.. ఇక కలిసి పనిచేస్తాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో అత్యంత ఫలవంతమైన రీతిలో పాలన మార్పు జరిగిందని, ఆ దేశంతో కలిసి పనిచేయడానికి



## గ్యాస్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ

**పదేపదే తప్పులు చేసే ఏజెన్సీలను ఉపేక్షించం**

**అధికారులతో సమీక్షలో మంత్రి నాదెండల మనోహర్**

2లో

గ్యాస్ సిలిండర్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ, క్షేత్రస్థాయి పరిశీలన అవసరమని ఉన్నతాధికారులకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్, సిలిండర్ల సరఫరా తదితర అంశాలపై బుధవారం రాజధాని అమరావతిలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, జిల్లాల జాయింట్ కలెక్టర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. పదే పదే తప్పులు చేసే ఏజెన్సీలపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బ్యాక్ ల్యాగ్స్‌ను ఈ వారంలోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు తెలుసు కోండంటూ అధికారులకు తెలిపారు.

## గెలుస్తామో లేదో తెలియకపోయినా రాజకీయాల్లోకి వచ్చా: పవన్ కల్యాణ్

అని ఆయన ప్రశంసించారు. ఇక్కడ విద్యనభ్యసించినవారు ఉన్నత శిఖరాలను అధిరోహించారని పవన్ కొనియాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..'ఏయూ లోగో ఎంతో బాగుంది.. ఎంతో అర్థం ఉంది. ఏయూ నిరంతరం ప్రకాశిస్తూ నిలవాలి. విద్యార్థులు ఉన్న ఫంక్షన్‌లో మాట్లాడడం అంటే నాకు పెద్ద సాహసం. ఇది అరాచక ప్రభుత్వాన్ని ఎదుర్కోవడం కంటే పెద్ద సాహసమే. యువత వద్ద నేను తెలివితేటలు వాడను.. మనస్సును మాత్రమే వాడతాను. యూనివర్శిటీలో చదువుకునే అవకాశం నాకు రాలేదు. కానీ మిమ్మల్ని కలిసే అవకాశం దేవుడిచ్చాడు. రాష్ట్ర పునర్నిర్మాణంలో యువత భాగస్వామి కావాలి. మార్పు తీసుకువచ్చేది యువత మాత్రమే. ఈ విశ్వవిద్యాలయంలో చదువుకున్న మహనీయులకు సుమాంజలులు. మీరు కొట్టిన చప్పట్లు ఆ మహనీయుల పాదాల చెంత వదిలేస్తా. ప్రపంచాన్ని మార్చగల అతిశక్తివంతమైన ఆయుధం విద్య. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం శక్తివంతమైన దేశంగా నిలిచింది. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో ముందుకెళ్తోంది. విద్యార్థులు బలమైన కలలు కనాలి.. నా ఆఖరి శ్వాస వరకూ భావితరాల కోసం పని చేస్తా. సమాజంలో అందరూ భయంలో కూరుకుపోయి ఉంటే నేను నిలబడ్డా. నాకు నచ్చిన విశాఖ నుంచి పోరాటం చేశా. నేను ఓటమికి సిద్ధపడి రాజకీయాల్లోకి వచ్చా. నేను నలిగిపోయి, దెబ్బతిని మాట్లాడుతున్నా. గెలుస్తామో లేదో తెలియకపోయినా... అన్నిటికీ సిద్ధపడే రాజకీయాలకు వచ్చా. మీకు ఎవరు నచ్చకపోయిన తీసిపడేయవచ్చు.. చివరకి పవన్ కల్యాణ్ అయినా. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటే సరిపోదు.. మీలో శక్తిని తెలుసుకోండి. విద్యార్థుల్లో ఎంత శక్తి ఉంటుందో చాలామందికి తెలియదు. ప్రతి ఒక్కరూ బలమైన ఆలోచన కలిగి ఉండాలి. తల్లిదండ్రులు, దేశం గర్వపడేలా యువత ఉండాలి. బాధ్యత గల పౌరులుగా ఎదగాలని.. అద్భుత విజయాలు సాధించాలని కోరుకుంటున్నా' అని అన్నారు. అనంతరం మెగా కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అందజేశారు.

# రియల్ మోసం!

నాన్ లేఅవుట్ చేసి ప్లాట్లు విక్రయిస్తున్న వారికి జరిమానా విధింపు జరుగుతున్న వారు ఎగ్గొట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలా పదుల సంఖ్యలో ఇడా పరిధిలోనే ఉంటారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో రియల్టర్ల నుంచి జరిమానా సొమ్ము వసూలు చేయకుండా అధికారులు ఉదాశీన వైఖరి ప్రదర్శిస్తూ పరోక్షంగా మద్దతు పలుకుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏలూరు, భీమవరం, వీరవాసరం, పాలకొల్లు, నర్సాపురం, జంగారెడ్డిగూడెంలో నాన్ లేఅవుట్లు వెలుస్తున్నాయి.

**భూమార్పిడి లేకుండానే..** గ్రామాల్లో రియల్టర్లు వ్యవసాయ భూము లను భూ మార్పిడి చేయకుండానే వ్యాపారం చేస్తున్నారు. రియల్టర్లు ప్రభుత్వానికి భూ మార్పిడి ఫీజు చెల్లించకుండానే ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఇడా) పరిధి లోకి 727 పంచాయతీలు, ఉమ్మడి జిల్లాలోని మునిసిపాలిటీలు ఉన్నాయి. అక్రమ లే అవుట్ లేని పంచాయతీలు, పట్టణాలు ఉండవనే తెలుస్తోంది. ఉదాహరణకు ఒక లేఅవుట్ నాలుగు ఎకరాలుంటే ఎకరాకు భూమార్పిడి ఫీజు చెల్లించి మూడు ఎకరాలు భూమిని అక్రమంగా ప్లాట్లుగా చేసి విక్రయి స్తున్నారు. నిబంధనల మేరకు 30 అడుగుల రోడ్డు, 10 శాతం సామాజిక స్థలం పంచా యతీకి దాఖలు చేయాలి. ఈ నిబంధనలు గాలికొదిలేశారు.

**మామూళ్లతో సరి** గ్రామాల్లో రెవెన్యూ, మున్సిపాల్టీల్లో టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూళ్లతో రియల్టర్లు అనధికారిక లేఅవుట్లను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాన్ లేఅవుట్లను గుర్తించిన విజిలెన్స్, రెవెన్యూ అధికారులు జరిమానాలు విధించినా, ప్రభుత్వానికి ఆదాయం వసూలు చేయాల్సిన అధికారులు రియల్టర్లు ఇచ్చే కాసులకు కక్కుర్తిపడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ల్యాండ్ కన్వర్షన్ ఫీజుగా ఐదు శాతం ఫీజు కింద చెల్లింపులు చేయాలి. రియల్టర్లు ప్రభుత్వానికి భూ మార్పిడి ఫీజు చెల్లించకుండా పంచాయతీల నుంచి అనుమతి తీసుకోకుండా అనధికారికంగా నివాస, వాణిజ్య అవసరాల కోసం ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేపడుతున్న దాఖలాలు కోకొల్లలు.

**ఇడా పరిధిలో అనధికారిక లేఅవుట్లు** ఇడా పరిధిలోని అనధికారిక లేఅవుట్లను ఇప్పటికే 500 వరకు గుర్తించారు. వాటిల్లో 300 లేఅవుట్లలో ఎల్ఆర్ఎస్ పౌథకం కింద వాటిని రెగ్యులరైజ్ చేశారు. దీనిద్వారా రూ.23 కోట్ల ఆదాయం ఇడాకు జమ అయ్యింది. ఈ నెల 23తో ముగియనున్న ఎల్ఆర్ఎస్ కింద మరో 200 లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీక రించేందుకుకు నోటీసులు జారీ చేసినట్టు అధికారులు చెబుతున్నారు. వీటి ద్వారా మరో రూ.20 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఒకప్పుడు జరిమానాలు విధించేవారని, ఇప్పుడది ఎల్ఆర్ఎస్ పరిధిలో వచ్చిందన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పు

1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను సెక్షన్ 22-ఎజాబితా నుంచి తొలగించాలని నిర్ణయించారు. ఇతర సర్వీస్ ఇనాంలలో ఉన్న మరో లక్ష ఎకరాల భూములకు కూడా విముక్తి కల్పించనున్నారు. ఈ పక్రియను చట్టబద్ధం చేసేందుకు ప్రత్యేకంగా ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2016 కంటే ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీం కింద పట్టాలు పొందిన పేదలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై ప్రతి ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌకర్యం కల్పించనున్నారు. దీని ద్వారా సదరు ఆస్తులకు అమ్ముకోవడానికి, వారసులకు గిఫ్ట్ డీడ్ రూపంలో ఇవ్వడానికి లబ్దిదారులకు పూర్తి హక్కులు లభిస్తాయి. ఫ్రీ హోల్డ్ కింద అర్హత కలిగిన 9.25లక్షల ఎకరాల భూములపై ఆయా యజమానులకు త్వరలోనే పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు సీఎం ప్రకటించారు. భూ రికార్డుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు. అంతేకాదు, రికార్డులను ట్యాంపరింగ్ చేయడానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ఆదేశించారు.

## ఇరాన్‌లో పాలన మారింది... ఇక కలిసి పనిచేస్తాం: ట్రంప్

సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన 'ట్రూత్ సోషల్' వేదికగా ఆయన ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు.ఇరాన్ ఇకపై యురేనియం శుద్ధి చేయదని ట్రంప్ తన పోస్టులో స్పష్టం చేశారు. భూమిలో లోతుగా పాతిపెట్టిన అణు ధూళిని తవ్వి తొలగించేందుకు ఇరాన్‌కు అమెరికా సహాయం చేస్తుందని తెలిపారు. ఇరాన్ ప్రస్తుతం అత్యంత కచ్చితమైన శాటిలైట్ నిఘాలో ఉందని, దాడి జరిగిన నాటి నుంచి అక్కడ ఏదీ మార్పు చెందలేదని పేర్కొన్నారు. తమ స్పేస్ ఫోర్స్ ఉపగ్రహాలు ఇరాన్ పై ఓ కన్నేసి ఉంచాయని వివరించారు. ఇరాన్‌తో టారిఫ్‌లు, ఆంక్షల ఉపశమనంపై తాము చర్చలు జరుపుతామని కూడా ట్రంప్ వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఉన్న 15 డిమాండ్లలో చాలా వాటికి ఇప్పటికే అంగీకారం కుదిరిందని ఆయన తన పోస్టులో వివరించారు.

## మే నెలలో 14 వేల మంది ఉద్యోగుల తొలగింపు ప్రచారం.. స్పందించిన అమెజాన్

ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ వచ్చే మే నెలలో దాదాపు 14 వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆసియా బిజినెస్ ఔట్ లుక్ వెల్లడించింది. అయితే, ఓ ఆంగ్ల మీడియా ఛానల్‌తో అమెజాన్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తెలిపారు. ఇలాంటి అసత్య ప్రచారం విశ్వసించవద్దని కోరారు. మే నెలలో చేపట్టనున్న ఈ తొలగింపుల్లో అమెజాన్ వెబ్ సర్వీసెస్, రిటైల్‌తో పాటు మానవ వనరుల విభాగాలలోని ఉద్యోగులపై ప్రభావం పడనుందని నివేదికలు తెలిపాయి. 2025 చివరి నాటికి ఈ సంస్థ 14 వేల మంది ఉద్యోగులను తొలగించగా, ఈ ఏడాది జనవరిలో 16 వేల మందికి ఉద్వాసన పలికింది. అయితే మరో విడత తొలగింపు అంటూ వచ్చిన వార్తలను అమెజాన్ ఖండించింది.

# గ్యాస్ సరఫరాలో నిరంతర పర్యవేక్షణ

అలాగే కాల్ సెంటర్, ప్రసార మాధ్యమాల్లో వచ్చే సమస్యలపై సైతం దృష్టి సారించాలని వారికి వివరించారు. ఇక రబీ సీజన్‌లో రైతుల ఇబ్బందులకు తావు లేకుండా చూడాలన్నారు. కీలక సమయంలో యంత్రాంగం అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. మార్చి రెండో వారంలో పశ్చిమాసియా యుద్ధ పరిణామాల కారణంగా ప్రజల్లో నెలకున్న ఆందోళనల నేపథ్యంలో జరిగిన అధిక గ్యాస్ బుకింగ్స్ బ్యాక్ ల్యాగ్స్ క్రమంగా తగ్గుతున్నాయని.. ఇది మంచి పరిణామం అని చెప్పారు. దీన్ని కొనసాగించేలా.. ఈ వారంలో బ్యాక్ ల్యాగ్స్ అన్ని పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని వారిని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. ప్రసార మాధ్యమాల్లో వచ్చే సమస్యలను గమనిస్తూ, వాటిని పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని వారిని కోరారు. వినియోగదారుల కేంద్రం 1965 కాల్ సెంటర్‌కు వచ్చే సమస్యలపైనా దృష్టి సారించాలన్నారు. ప్రతిరోజూ సమస్యలను పరిశీలన చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. పదే పదే తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు సరైన సమయంలో గ్యాస్ డెలివరీ జరగాలన్నారు. ప్రజలను ఇబ్బందులు పెడుతూ వారికి చెందాల్సిన గ్యాస్ సిలిండర్‌ను పక్కదారి పట్టించే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దేపదే తప్పులు చేసే వారిపై, ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు అందుతున్న ఏజెన్సీలపై దృష్టి సారించాలని ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వారికి స్పష్టం చేశారు. ఏజెన్సీలను మొదట హెచ్చరించండి.. అప్పటికీ దారిలోకి రాకపోతే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తే మాత్రం చర్యలు తప్పవనే సందేశం ప్రజల్లో?కి వెళ్లాలన్నారు. వచ్చిన బుకింగ్‌లు ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా ఏజెన్సీలతో జాయింట్ కలెక్టర్లు నిత్యం సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ డెలివరీ విషయంలో ఆల్యసంగా జరుగుతున్నట్లు కనిపిస్తోందన్నారు. దీన్ని అదిగమించేలా గ్రామీణ ప్రాంతంలోని ఏజెన్సీల వారితో సమన్వయం చేసుకోవాలన్నారు. రోజువారీ వస్తున్న బుకింగ్స్ ఎంత..? డెలివరీలు ఎన్ని..? గతంలో ఉన్న బ్యాక్ ల్యాగ్స్ ఎన్ని పూర్తి చేస్తున్నారనే అంశాలను ప్రతి రోజూ ఏజెన్సీలు అప్ డేట్ చేసేలా ప్రత్యేక వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. కీలక సమయంలో గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం 5 కేజీల గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ 5 కేజీల బండలు అవసరమైన వారికి కేంద్ర మార్గదర్శకాల ప్రకారం పంపిణీ చేయాల్సి ఉందన్నారు.

## పతనమవుతున్న డాలర్ వైభవం

అమెరికాపై ప్రపంచ దేశాలు క్రమేణా విశ్వాసాన్ని కోల్పోతున్నాయి. సుంకాలు, ఆంక్షలతో సకల దేశాలను బెదిరించడం మొదలుపెట్టిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధానికి వెళ్లి అనూహ్య ఉపద్రవాలను కొనితెచ్చుకుంటున్నాడు. స్వదేశంలోను, విశాల ప్రపంచంలోను పరిహాసాల పాలవుతున్నాడు. ఆయన విధానాలు అమెరికా, అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తున్నాయి. సైనిక సామర్థ్యాలకు తోడుగా దౌత్యనీతి, రాజకీయ విధానాలు యుద్ధ జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తాయి. రాజకీయ పర్యవసానాలను కాకుండా అంతర్జాతీయ విపణిని దృష్టిలో పెట్టుకుని ట్రంప్ చేస్తున్న ప్రకటనలు న్యూయార్క్ షేర్ బజార్‌కు తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తున్నాయి. భారీగా వాటిల్లుతున్న దీర్ఘకాలిక నష్టాన్ని నివారించలేకపోతున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పెత్తనానికి సంకేతం డాలర్. ఈ కరెన్సీ ప్రాభవ ప్రాబల్యాలు చమురు క్రయవిక్రయాలపై ఆధారపడి ఉన్నాయనడం సత్యదూరం కాదు. 1973లో అరబ్బుఇజ్రాయెల్ యుద్ధం అనంతరం చమురు ధరలు మిన్నంటాయి. నాటి అమెరికా విదేశాంగ మంత్రి మరుసటి సంవత్సరం హెన్రీ కిసింజర్ చొరవతో 1974లో సౌదీ అరేబియా అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం అంతర్జాతీయంగా చమురు విక్రయాలన్నీ అమెరికన్ డాలర్లలో నిర్వహించాలి. అప్పటి నుంచీ ప్రపంచవ్యాప్త వాణిజ్య లావాదేవీలలో డాలర్ ప్రాముఖ్యం ప్రథమ ప్రాధాన్యం నుంచి ఏకైక అంతర్జాతీయ మారకంగా పరిణమించింది. చివరకు తెలుగునాట గ్రామీణ బ్యాంకుల నుంచి విదేశాలలో అంతర్జాతీయ బ్యాంకుల దాకా స్విఫ్ట్ కోడ్ విధానం, ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు సమస్తం అమెరికా కనుసైగల్లో జరుగుతున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో చమురు సింహభాగం ఆక్రమించడం, అది అమెరికన్ కరెన్సీతో అనుసంధానమై ఉండడంతో ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు అన్నీ కూడా న్యూయార్క్‌లోని అమెరికా కేంద్ర బ్యాంకు (ఫెడరల్ రిజర్వ్)లో తమ తమ దేశాల బంగారం నిల్వలను భద్రపరచుకున్నాయి. అంతర్జాతీయ లావాదేవీలలో సత్వర చెల్లింపులకు తోడుగా తమ కరెన్సీలో ఒడుదుడుకులు తలెత్తిన సందర్భాలలో ఈ బంగారం నిల్వలను ఆయా దేశాలు వాడుకుంటాయి. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ వాణిజ్య లావాదేవీలపై అమెరికా రాజకీయ మేఘాలు కమ్ముకుంటున్నాయి. చమురు దేశాల సంపాదనతో బలోపేతమైన అమెరికా డాలర్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తిరుగులేని పెత్తనం చలాయిస్తోంది. చమురు ఉత్పత్తిలో అగ్రగాములు అయిన ఇరాక్, రష్యాలు తమ సంపదను అమెరికా కేంద్ర బ్యాంకులో భద్రపరచుకోగా అమెరికా ఆ ఆస్తులను కబళించడంతో ప్రపంచం విస్తుపోయింది. ట్రంప్ రెండో రాకడతో ప్రపంచ ఆర్థిక, రాజకీయ సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయి. ఈ దృష్ట్యా డాలర్‌పై విశ్వాసంతో ముందుకెళితే మున్ముందు పెనుముప్పు వాటిల్లవచ్చని గ్రహించిన అనేక దేశాలు తమ బంగారం నిల్వలను అమెరికా కేంద్ర బ్యాంకు నుంచి ఉపసంహరించుకుంటున్నాయి. భారత్ గత ఆర్థిక సంవత్సరంలో 100 టన్నుల బంగారాన్ని వెనక్కు తీసుకున్నది. ఇరాన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న ఫ్రాన్స్, జర్మనీ, చైనా సైతం అమెరికా నుంచి తమ బంగారం నిల్వలను వెనక్కి తీసుకుంటున్నాయి. బంగారాన్ని స్వదేశాలకు తీసుకువెళ్లడంతో పాటు ప్రత్యామ్నాయ మారకంపై కొన్ని దేశాలు దృష్టి సారించాయి. ఈ విషయంలో చైనా చురుగ్గా ఉన్నది. ఇరాన్‌తో పాటు వెనెజువెలా అమెరికా డాలర్లలో కాకుండా చైనా కరెన్సీ యువాన్లలో తమ చమురు వాణిజ్యాన్ని నిర్వహించాయి. ఈ రెండు దేశాల చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం చైనా. రష్యా సైతం అదే బాటను అనుసరిస్తూ డాలర్ పెత్తనానికి ఎదురు తిరుగుతోంది. ఈ రెండు దేశాలే కాకుండా కొన్ని ఇతర దేశాలు సైతం డాలర్ యేతర కరెన్సీలో అంతర్జాతీయ చెల్లింపులకు ఆసక్తి చూపుతున్నాయి. భారత్ సహా బ్రిక్ దేశాలు సి.ఐ.పి.ఎస్.తో పాటు ఎస్.పి.ఎఫ్.ఎస్ విధానంలో అంతర్జాతీయ చెల్లింపులకు శ్రీకారం చుట్టాయి. అమెరికన్ డాలర్‌లో కాకుండా ఇతర కరెన్సీలలో విదేశీ చెల్లింపులు చేసే దేశాలను అదనపు సుంకాలతో దండిస్తామని అమెరికా అధ్యక్షుడు పలుమార్లు హెచ్చరించడం ఇక్కడ గమనార్హం. ఈ పరిస్థితులలో అమెరికా కేంద్ర బ్యాంకులో తమ బంగారం నిల్వలను తగ్గించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాయి. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి దిగ్బంధంలో చైనా కరెన్సీలో తమకు చెల్లింపులు జరిపిన వారి నౌకలను మాత్రమే ఇరాన్ అనుమతిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇరాన్‌తో అనాలోచితంగా ఆరంభించిన యుద్ధంతో అమెరికా నష్టపోతుండగా రష్యా, చైనాలు మౌనంగా ఉంటూ గరిష్ఠ ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నాయి. పరస్పర పొంతన లేకుండా ట్రంప్ చేస్తున్న ప్రకటనలతో ఆయన వ్యక్తిగత ప్రతిష్ఠ పలుచన అవడమే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థ సైతం కుదేలు అవుతోంది.




## భవానీపూర్ లో మమత నామినేషన్

అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపూర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

## టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

# క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రవాణా, క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడల వికాసానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు యువనేత, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. లోకేశ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాంధ్ర ప్రదేశ్ కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియాన్ని వందల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా మరో రూ.20 కోట్లు.. అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.160 కోట్లను మూడు దశల్లో ఖర్చు చేయనుందని మంత్రి మండిపల్లి తెలిపారు. విజయవాడకు తలమానికంగా నిలిచిన ఈ స్టేడియం గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శాప్ సమన్వయంతో దీని అభివృద్ధికి జీవో తీసుకురావడం జరిగిందని చెప్పారు. విజయవాడ స్టేడియం అభివృద్ధితోపాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా క్రీడల వికాసానికి ఎంపీ అపూర్వ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం మంత్రులు, ఎంపీలు నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి కావాల్సిన నిధులను సాధిస్తున్నారని కొనియాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విజయవాడ ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి శాశ్వత గుర్తింపు రావడంతో విజయవాడకు మహర్దశ పట్టనుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అమరావతి ప్రాంతంతో పాటుగా విశాఖ, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగవుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కానుందని, స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు కానుందని ఆయన పేర్కొన్నారు. అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని శివనాథ్ తెలిపారు. మహిళా క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించేలా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందన్నారు. యువ కెరటాలైన అధికారులు జిల్లా యంత్రాంగంలో ఉండటం ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధిలో ఎంపీ కేశినేని శివనాథ్ పాత్ర అత్యంత కీలకమని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. దాని అభివృద్ధి కోసం సుమారు 20 సార్లు స్టేడియానికి వెళ్లి సూచనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఎంపీ కేశినేని శివనాథ్ కోరినట్లుగా స్టేడియంలో ఓ బ్లాక్‌కు మహిళా క్రీడాకారిణి పేరు పెడతామని తెలిపారు. వచ్చే ఏడాది నాటికి స్టేడియం రూపు రేఖలు మారిపోనున్నాయని చెప్పుకొచ్చారు శాప్ చైర్మన్. వచ్చే సంవత్సరం ఓ అంతర్జాతీయ క్రీడాకారుడిని స్టేడియానికి తీసుకువచ్చి కార్యక్రమం చేపడతామని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు.

## నేడు వేమూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన...

నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరిదిద్దే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఈ క్రమంలోనే రైతులకు ఎలాంటి అపోహలు, ఆందోళనలు లేకుండా స్పష్టమైన హక్కు పత్రాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో పొలాల హద్దు రాళ్లపై, రైతులకు ఇచ్చే పట్టాదారు పాసు పుస్తకాలపై నాటి ముఖ్యమంత్రి ఫొటోలు ముద్రించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. వీటన్నింటినీ ప్రక్షాళన చేస్తున్న కూటమి ప్రభుత్వం, రాజముద్రతో కూడిన కొత్త పాసు పుస్తకాలను రైతులకు అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 16,816 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాల్సి ఉండగా, ఇప్పటివరకు 6,976 గ్రామాల్లో ఈ ప్రక్రియ పూర్తయింది. ఈ ఏడాది చివరికల్లా మిగిలిన గ్రామాల్లోనూ సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో భాగంగా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 5,717 గ్రామాల్లో సుమారు 22.79 లక్షల పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేసింది. భవిష్యత్తులో భూ రికార్డుల తారుమారుకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా భూ రికార్డుల భద్రత కోసం అత్యంత అధునాతనమైన బ్లాక్‌చైన్ టెక్నాలజీని వినియోగంలోకి తీసుకురానుంది. ఈ విధానం అమలైతే రికార్డులను ట్యాంపర్ చేయడం దాదాపు అసాధ్యం. గురువారం జరిగే కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలోని 8 మండలాల పరిధిలో 3,658, ప్రత్యేకంగా వేమూరు నియోజకవర్గంలో 1,795 పాసు పుస్తకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పంపిణీ చేయనున్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు** ఉదయం 10:50 గంటలకు భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామానికి చేరుకుంటారు. 11 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి, రైతులతో ముఖాముఖిగా మాట్లాడతారు. మధ్యాహ్నం 2:10 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. పర్యటన ముగించుకుని సాయంత్రం 4:05 గంటలకు తిరిగి అమరావతికి బయలుదేరుతారు.

నంది పత్రిక
గురువారం 09 - 04 -2026

# మనం కూడా ముఖేష్ అంబానీలాగా పెద్ద బిలియనీర్ కావాలంటే ఏం చేయాలి....?

**మంత్రాలయం ఏప్రిల్08 (నందిదినపత్రికపత్రినిధి)** హిరణ్యకశిపుడిని సంహరించిన తరువాత నృసింహస్వామి ఓఎత్తైన సింహాసనంమీద కూర్చుంటారు. గోళ్ళనుంచి రక్తపు బొట్లు కారుతూ చాలా ఉగ్రంగా ఉంటారు. బ్రహ్మ శివుడు ఇంద్రాది దేవతలు చివరకు లక్ష్మీదేవి కూడా స్వామి దగ్గరకు వెళ్ళడానికి సంకోచించి ప్రహ్లాదుడిని పంపిస్తారు. స్వామి ప్రహ్లాదుడిని రెండుచేతులతో ప్రేమగా పైకిఎత్తి తన తొడ మీద కూర్చోపెట్టుకుని బ్రహ్మాది దేవతలుభయపడుతూ ఉన్నారు. నా దగ్గరకు రావడానికి, నీకు భయంగా లేదా అని అడుగుతారు. స్వామి మీరు నారక్షకులు, నన్ను తరింపచేయడానికి వచ్చారు. నాకు భయం ఎందుకు కలుగు తుంది. అంటాడు ప్రహ్లాదుడు. నీకు ఇష్టమయిన ఓచక్కని కోరిక కోరుకో అంటారు స్వామి. ప్రహ్లాదుడు ఆశ్చర్యపోతాడు. స్వామి కోరిక కోరుకోమన్నా రేమిటి. నాలో ఇంకా తీరని కోరిక ఏమయినా మిగిలి పోయిందా అని.మామాం ప్రలోభయా నన్ను ప్రలోభ పెట్టకు స్వామి అన్నాడు. ప్రహ్లాదుడు. కోరిక అంటే శరీరమమకారం కలుగు తుంది. ఊబిలోకి లాగేస్తుంది. ఓకోరిక అంటూ మొదలవుతే అది అక్కడితో ఆగదు కదా. స్వామి అంటారు.అందరి కోరికలు తీర్చే వాడిని నేను. నన్ను చూడగానే భక్తులు కోరికలు కోరుకుంటారు. నిన్నునాఒళ్ళోకూర్చోపెట్టు కున్నానునీపట్ల ప్రీతుడనై ఉన్నాను, ఏదయినా కోరికకోరుకో అని అన్నాడు.అప్పుడుప్రహ్లాదుడు స్వామీ మీకో విషయం చెప్పవచ్చా అని అడిగి ఇలా అంటాడు, ఇంద్రియాణి మనః ప్రాణ ఆత్మ ధర్మో ధృతిఃహ్రీః శ్రీస్తేజః స్మృతిః సత్యంయస్య నశ్యన్తి జన్మనా భాగవతం 7:10:8 ఓప్రభూ, ఒక వ్యక్తికి పుట్టుక ప్రారంభం నుండే ఉన్న కామ కోరికల కారణంగా, అతని ఇంద్రియాలు, మనస్సు, జీవితం, శరీరం, మతం, ఓర్పు, తెలివి, సిగ్గు, ఐశ్వర్యం, బలం, జ్ఞాపకశక్తి మరియు సత్యసంధత అన్నీ నశించిపోతాయి అని.

స్వామి మళ్ళీకోరిక కోరుకో పర్వాలేదు అనడంతో ఇక తప్పదని భావించి ప్రహ్లాదుడు మిమ్మల్ని ఎప్పుడూ ఏ కోరికాకోరకుండా ఉండేలానూ, నామనస్సులో ఏకోరికా కలగకుండా ఉండేలానూ వరమివ్వండి అని కోరుకున్నాడు. స్వామి ముగ్ధడయి ప్రహ్లాదుడిని ఓమన్వంతరంపాటు భూలోకానికి చక్రవర్తిని చేసారు. స్వామి అవ్యాజ కరుణామూర్తి.

భక్తితో, ఆర్తిగా నృసింహస్వామి పాదాలను పట్టుకోగలుగుతే బిలియనీర్ అవాలనే కోరిక నశిస్తుంది లేదా స్వామి ముగ్ధడవుతే బిలియనీర్ ఏమి ఖర్మ బిలియన్ బిలియన్ల అనుగ్ర హిస్తారు వద్దు మహాప్రభూ అన్నా.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న" చలువ పందిర్లు"

**లక్షల ఖర్చు..గట్టిగా గాలి వేస్తే కూలిపోయేందుకు సిద్ధం.**

**గత ఏడాది వాడిన సన్న కర్రలే నేడు సంజీవనగర్ గేట్ పందిరిలో దర్శనం.**

**చలువ పందిర్లకు 5 లక్షలు .**

**ఇతర ప్రాంత కాంట్రాక్టర్ అంటే అధికారులకు ఎంత ప్రేమో.**

**కాసులకు కక్కుర్తి,నాణ్యత లేని చలువ పందిర్లతో ప్రజల ప్రాణాలకు ముప్పు.**





**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 8 ( నంది పత్రిక )** నంద్యాల మున్సిపల్ అధికారులు కాసులకు కక్కుర్తి పని నాణ్యత లేని చలువ పందిర్లు వేయించడంతో కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి.చలువ పందిర్లు క్రింద నిలబడాలంటే ప్రజలు బయటపడే పరిస్థితి నెలకొంది.ప్రజల ప్రాణాలతో మున్సిపల్ అధికారులు చలగటమాడుతున్నారు.విశేషం ఏమంటే గత ఏడాది వాడిన సన్న కర్రలను ఈ ఏడాది వాడడం విశేషం.వేసవి కాలంలో సిగ్నల్ లిట్ వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని ప్రాంతాల్లో చలువ పందిర్లు వేయడం ఆనవాయితీగా వస్తుంది.ఈ ఏడాది ఎండలు మండిపోవడం,కాసింత ఆలస్యంగా అయినా మున్సిపల్ అధికారులు ఆలోచించి వారికి అనుకూలమైన ఇతర ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్ కు చలువ పందిర్లు వేయించారు.చలువ పందిర్లకు దాదాపు 5 నుంచి 6 లక్షలు ఖర్చుపెట్టినట్టు సమాచారం.చలువ పందిర్లు కు ఎవరైనా నాణ్యత,గట్టి కర్రలు వాడితే గాలులు వీచిన పడిపోకుండా ఉంటాయి.అందుకు విరుద్ధంగా సన్నటి కర్రలతో వేయడం వల్ల కొన్ని ప్రాంతాల్లో అప్పుడే కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి.సంజీవనగర్ గేటు వద్ద గత ఏడాది వాడిన కర్రలను ఉపయోగించినట్టు తెలుస్తోంది.నంద్యాల పట్టణంలో ఎందరో కాంట్రాక్టర్లు ఉన్నా ఎక్కడో దూరంగా ఉన్న కాంట్రాక్టర్లు పనులు అప్పగించినప్పుడే అర్థం అయింది.కాసులకు కక్కుర్తి పడి ప్రజల ప్రాణాలు చెలగాటం ఆడటానికి అధికారులు నాణ్యత లేని చలువ పందిర్లు వేస్తున్నారని అర్థం అయింది.నంద్యాల మున్సిపల్ అధికారుల పనితీరు అసలు బాగా లేదని ఇటీవల ప్రభుత్వం సర్వే చేసిన గ్రేడింగ్ లో నంద్యాల మున్సిపల్ అధికారుల పనితీరు సున్నా వచ్చిన విషయం తెలిసిందే.సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న దాదాపు436 మంది అధికారుల పనితీరులో దాదాపు 136 మంది అధికారులు గ్రేడింగ్ లో సున్నా మార్కులు రావడంతో అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.నంద్యాల మున్సిపల్ అధికారులు లంచాలు తప్పా ప్రజలకు ఏమి చేసింది లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.అధికారులు ఇప్పటికైనా ప్రజలకు ఏమి జరగాలంటే చలువ పందిర్లు ప్రజలపై పడకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మొక్క జొన్నలకు రూ.2 వేల 4 వందలు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి.





**ప్రభుత్వం మొక్క జొన్నలకు కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి.**

**కలెక్టర్ కార్యాలయం దగ్గర 9 వతేది జరిగే ధర్నాలో జొన్న, మొక్క జొన్న రైతులు పాల్గొని జయ ప్రదం చేయండి.**

**ఎపి రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటి పిలుపు.**

**బేతంచెర్ల ఏప్రిల్ 8 ( నంది పత్రిక ).** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం రైతు పండించిన ప్రతిగింజను, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,కొనుగోలు చేస్తామని, రైతుల అకౌంట్లలో డబ్బులు చెల్లిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలు అయ్యాయని, ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బారాయుడు అన్నారు. మొక్క జొన్నలకు మద్దతు ధర 2 వేల 4 వందల రూపాయలు సాధించుటకై, ఈనెల 9 వతేది గురువారం నాడు,నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు జరిగే ధర్నాలో జొన్న, మొక్క జొన్నల రైతులతో కలిసి ధర్నా నిర్వహించడం జరుగుతున్న కార్యక్రమంపై, రైతులందరూ కలిసి రావాలనే ప్రచార జీపు జాతా బుధవారం నాడు బేతంచెర్లకు చేరుకున్నది.బేతంచెర్ల, ఆర్ఎస్. రంగాపురం,అంబాపురం, హెచ్. కొట్టాల, గోర్ల గుట్ట తదితర గ్రామాలలో కర పత్రాలు పంపిణీ చేసింది.ఈ సందర్భంగా జాతాలో పాల్గొన్న రైతు సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి బి.రామ చంద్రుడు, జిల్లా సహాయ కార్యదర్శులు సురేష్,రామ మోహన్,శ్రీనివాస రెడ్డిలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన అన్ని దాన్యాలను గిట్టు బాటు ధరలు కల్పిస్తామని, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేస్తామని, గత ఖరీఫ్ కాలంనాడే, మొక్క జొన్నకు 2 వేల 4 వందల రూపాయలు మద్దతు ధర ప్రకటించింది కానీ,ఒక్క మొక్క జొన్న గింజను కూడా కొనుగోలు చేయలేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయక పోవడం వల్ల క్వింటాలు మొక్కజొన్నలు,16 వందలు,17 వందల రూపాయలకే దళారులకు, రైతులు అమ్ముకొని తీవ్ర నష్టాల పాలయ్యారు. మన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పుట్టపర్తిలో,సత్య సాయి బాబా పుట్టిన రోజు వేడుకలకు హాజరైన సందర్భంగా, మొక్క జొన్నలను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేస్తానని ప్రకటించాడు కానీ రాష్ట్రంలో, ఏ ఒక్క గింజను కొనుగోలు చేయలేదు. మన ముఖ్య మంత్రి మాటలు నీటిపై మూటాల్లా తెలిపోయాయి. ప్రభుత్వాలు రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చడం తప్పా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రక్క రాష్ట్రమైన తెలంగాణాలో 2 వేల 4 వందల మద్దతు ధరతో మొక్క జొన్నలను కొనుగోలు చేస్తున్నది. ఈ రబీలో మొక్క జొన్నలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని లేఖ రాసినట్లుగా చంద్ర బాబు నాయుడు ప్రకటించారు అంటే తమకు భాద్యత లేనట్లు కేంద్రం పైన నెట్టి, రైతులకు మొండి చేయి చూపించే లాగా ఉన్నారు. మన జిల్లా ఎంఎల్ఏలు, కలెక్టర్లు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి 2 వేల 4 వందల రూపాయల మద్దతు ధరతో, మొక్క జొన్నలను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయించాలని, ఏపి రైతుసంఘం నంద్యాల జిల్లా కమిటి నాయకత్వాన,ఏప్రిల్ 9 వతేది గురువారం నాడు నంద్యాల కలెక్టర్ ఆఫీసు ముందు జరుగు ధర్నాలో, మొక్క జొన్న రైతు లందరూ పాల్గొని,మద్దతు ధర తో ప్రభుత్వమే కొనేంత వరకు పోరు బాట సాగించాలని రైతులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు వై.ఎల్లయ్య, బి.రామాంజనేయులు,రాజ బాబు,రైతు సంఘం నాయకులు బి.బాల శేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత పవన్ ఖేరా కోసం అసోం పోలీసుల గాలింపు... హైదరాబాద్ వచ్చినట్టు అనుమానం!

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పవన్ ఖేరా కోసం అసోం పోలీసులు గాలిస్తున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రిణి భుయాన్‌కు మూడు పాస్‌పోర్టులు ఉన్నాయంటూ పవన్ ఖేరా చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో అసోం పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆయనను విచారించేందుకు అసోం పోలీసులు వెతుకుతున్నారు. నిన్న సాయంత్రం ఢిల్లీలోని నిజాముద్దీన్ ఈస్ట్ ప్రాంతంలోని పవన్ ఖేరా నివాసంలో పోలీసులు తనిఖీ చేశారు. ఇంటిలోని కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. సోదాలు జరిగినప్పుడు ఆయన ఇంట్లో లేరు. అసోం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో ఆయన సోమవారమే అసోం నుంచి వచ్చేశారని తెలుస్తోంది. ఆయన హైదరాబాద్‌కు వచ్చినట్లు జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. కెమెరాలకు చిక్కకుండా ఆయన జాగ్రత్త పడుతున్నారని తెలుస్తోంది. మీడియా కంట పడకుండా ఆయన కారులో ముఖం దాచుకున్నట్లు బీజేపీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, పవన్ ఖేరా గౌహతి నుంచి హైదరాబాద్ పారిపోయారని విమర్శించారు

# అందరికీ ఉపాధి పనులు

**ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ**



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 8** గ్రామాలలో పేదలందరికీ ఉపాధి హామీ పనులు కల్పిస్తామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ పేర్కొన్నారు.బుధవారం ప్రాజెక్టు డైరెక్టర్ బండి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. ముందుగా ఏ కోడూరు గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఉపాధి కూలీలతో కాసేపు ముచ్చటించారు. ఉపాధి కూలీలు పనులు చేసిన మేరకు వేతనాలు వస్తున్నాయా లేదా అంటూ వారిని ప్రశ్నించారు. ఒక్కొక్క ఉపాధి కూలీకి ఎంత వస్తుంది అన్న విషయాన్ని కూడా ఆయన విచారించారు. ఒక్కొక్క కూలికి 295 రూపాయలు మొదలుకొని 360 రూపాయల దాకా వస్తూ ఉందని పలువురు ఉపాధి కూలీలు ప్రాజెక్టు డైరెక్టర్ కు వివరించారు. కూలీలకు సంబంధించి రెండు ఫోటోలు అప్లోడ్ అవుతూనే పేమెంట్ వస్తుందన్న విషయాన్ని ఉపాధి కూలీలు గుర్తించాలని ఆయన సూచించారు. గ్రామాలలో అందరికీ ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వెంగల్ రెడ్డి పేట గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పనులను కూడా ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ పరిశీలించారు. ఎన్.ఎం.ఎస్ నందు ఎవరు హాజరు పంపుతున్నారు, పని గంటలను గురించి ఇక్కడ కూడా ఉపాధి శ్రామికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ఇసి హాజరు అయ్యారు. అనంతరం అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వసుధారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు




# ఏప్రిల్ 9 నుండి 23 వరకు పోషణ పక్వాడ కార్యక్రమాలు

**సమర్థవంతంగా నిర్వహించాలి - ఐసిడిఎస్ పిడి పి. విజయ**

**కర్నూలు నంది పత్రిక....** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9 నుండి 23 వరకు నిర్వహించబడుతున్న పోషణ పక్వాడ కార్యక్రమాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయ సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ మరియు ప్రైవేట్ మేటర్నిటీ ఆసుపత్రుల్లో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని మాతృశిశు ఆరోగ్య సేవలను సమగ్రంగా అందించాలన్నారు.రెండు సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి దృష్ట్యా మొబైల్, టీవీ వంటి స్క్రీన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. అలాగే ప్రాసెస్డ్ ఫుడ్స్, రెడీ-టు-కుక్ మరియు రెడీ-టు-ఈట్ ఆహార పదార్థాల వినియోగాన్ని తగ్గించి, సహజ మరియు ఇంటి వంట ఆహారాన్ని ప్రోత్సహించాలన్నారు. ఇవి అధిక సోడియం, ఎమల్సిఫైయర్లు, స్టెబిలైజర్లు కలిగి ఉండటం వల్ల ఆరోగ్యానికి హానికరమని తెలిపారు.చిప్స్, కుర్కురే వంటి జంక్ ఫుడ్స్‌కు బదులుగా శెనగలు, పప్పులు, పల్లీలు, పాప్‌కార్న్, పండ్లు వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను వినియోగించాలని సూచించారు.కుటుంబంలో పురుషుల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆరోగ్యకరమైన స్నాక్స్ తయారీ, శిశు ఉపాహార (వీనింగ్ ఫుడ్) తయారీ పోటీలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా తక్కువ ఖర్చుతో, స్థానికంగా లభించే పదార్థాలతో తండ్రుల కోసం బొమ్మల తయారీ పోటీలు నిర్వహించాలని సూచించారు.పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం బొమ్మలు మరియు కథా పుస్తకాల దానం కార్యక్రమాలను ప్రోత్సహించాలని, సమాజం చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.పోషణ పక్వాడ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖలు, ప్రజాప్రతినిధులు, సమాజంలోని అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని ఆమె కోరారు.

# వాహనాల బహిరంగ వేలం



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఆదేశాల మేరకు మరియు జె. బాబూ ప్రసాద్, సబ్ డివిజనల్ పోలీసు అధికారి, కర్నూలు ఉత్తర్వుల మేరకు, ఎస్. మన్సూరుద్దిన్, ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీసు ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో సీజ్ చేయబడి, యజమానులు లేని/దావా లేని పాత వాహనాల బహిరంగ వేలం నిర్వహణ. కర్నూలు పట్టణ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడి, సుదీర్ఘకాలంగా కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఆవరణలో నిలిపి ఉంచిన మరియు యజమానులు ఎవరూ క్లెయిమ్ చేయని క్రైమ్.నం. 257/2025 కేసులో గల 31- ద్విచక్ర వాహనాలు, 2-ఆటోలను ఆంధ్రప్రదేశ్ పోలీసు చట్టం మరియు కోర్టు ఆదేశాల ప్రకారం బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి నిర్ణయించడమైనది.

**వేలం వివరాలు: c తేదీ: 14.04.2026** సమయం: ఉదయం 10.00 గంటల నుండి.c వేలం జరుగు స్థలం: కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్, కొత్తపేట, కర్నూలు నిబంధనలు మరియు షరతులు 1. పాల్గొనుట: వేలంలో పాల్గొనేవారు తమ ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు తగిన గుర్తింపు కార్డులతో హాజరు కావాలి. 2. ముందస్తు డిపాజిట్: వాహనంపై వేలం పాట పాడే ముందు, నిర్ణీత మొత్తం (జువీణ) ళి=ం. 1000/-ರಿ ను డిపాజిట్ చేయాలి. 3. చెల్లింపు: వేలంలో వాహనం గెలుచుకున్న వారు, అదే రోజున మొత్తం డబ్బును చెల్లించి వాహనాన్ని తీసుకువెళ్లాలి. 4. పరిశీలన: వాహనాలను వేలం రోజు ఉదయం 9 గంటల నుండి పరిశీలించవచ్చు. 5. నిర్ణయం: వేలం నిర్వహణ విషయంలో పోలీసు అధికారుల నిర్ణయమే అంతిమం. ఆసక్తి గల ప్రజలు, వాహన యజమానులు (ఏమైనా ఉంటే) ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఇన్స్ పెక్టర్ ఎస్. మన్సూరుద్దిన్ తెలపడమైనది.

# కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ





**రాజ్ విహార్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు**

**ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరు**

**ఎక్కువ మంది బాధితులు రోడ్డు ప్రమాదంవారే డా. సుమంత్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు, నంది పత్రిక....**రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. కిమ్స్ హాస్పిటల్స్, కర్నూలు న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యూరోసర్జన్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ ర్యాలీ రాజ్ విహార్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమని చెప్పారు. రోడ్డు మీద బాధ్యతాయుతంగా నడుచుకుంటేనే ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు.

కిమ్స్ హాస్పిటల్స్ న్యూరోసర్జరీ విభాగం ఆధ్వర్యంలో వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ హెల్మెట్ ధరించడం ప్రాణాలను కాపాడే ముఖ్యమైన అలవాటు అని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం న్యూరోసర్జన్ డా. సుమంత్ కుమార్ మాట్లాడుతూ, న్యూరోసర్జరీల కోసం ఎక్కువ మంది బాధితులు రోడ్డు ప్రమాదాలు జరిగిన వారే ఎక్కువగా ఉంటారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు అవుతాయని, తలకు గట్టి దెబ్బ తగిలితే మెదడు, వెన్నెముకపై తీవ్ర ప్రభావం పడుతుందని, కొన్ని సందర్భాల్లో శాశ్వత వికలాంగత లేదా ఆకస్మిక మరణాలు సంభవించే ప్రమాదం ఉందన్నారు.

హెల్మెట్ ధరించడం ద్వారా ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వ్యక్తిని సురక్షితంగా సమీప ఆసుపత్రికి తరలించడం, అవసరమైతే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం వంటి ప్రాథమిక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ కర్నూలు ఏవీపీ డా. ఆదిత్య, న్యూరో సర్జరీ విభాగం డాక్టర్లు, మార్కెటింగ్ జీఎం ఆనంద్, ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తామని కిమ్స్ ప్రతినిధులు తెలిపారు.

# కుటుంబానికి 125 రోజులు కల్పిస్తూ, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**కల్లూరు మండల ఎం.పి.డి.ఓ శ్రీ జి.నగశేషాచల రెడ్డి**



**కర్నూలు నంది పత్రిక.....**కుటుంబానికి 125 రోజులు కల్పిస్తూ, న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు మండల ఎం.పి.డి.ఓ శ్రీ జి.నగశేశాచల రెడ్డి అన్నారు. బుధవారం, మండల అభివృద్ధి అధికారి కల్లూరు మండల ఎం.పి.డి.ఓ జి.నగశేశాచల రెడ్డి మరియు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, డ్వామా, కర్నూలు డివిజన్, శ్రీమతి పి.పద్మావతి. కల్లూరు మండలం, నెరవాడ గ్రామ పంచాయితీ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి శ్రామికుల ద్వార పని జరుగుతున్న చెక్ డ్యామ్ నందు పూడిక తీసివేత పనిని సందర్శించారు. అధికారులు ఉపాధి శ్రామికులతో మాట్లాడుతూ! 2026-2027 ఆర్థిక సంవత్సరం మొదలు అయ్యింది, గ్రామాలలో పొలం పనులు తగ్గుతున్నాయి, గ్రామాలలో పథకం క్రింద జాబ్ కార్డులను ఉపాధి పనికు హాజరై వికసిత్ భారత్ గారెంటీ ఫర్ రోజ్గార్ అజీవిక మిషన్ గ్రామీణ్ వొచ్చే నెల నుంచి అమలు వస్తు జాబ్ కార్డు ఉన్న కుటుంబానికి 125 రోజులు కల్పిస్తూ, అవకాశాన్ని ఉపయోగించుకొని, పనికి హాజరై పనికి ప్రభుత్వం నిర్దేశించిన దినసరి కూలి రూ.307/-కి వచ్చేవిధంగా నాణ్యతగా పని చేయాలని పథకమును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. గ్రామములో 40 నుంచి 50 మంది శ్రామికులకు ఒక మేట్ ను నియమించుకొని మేట్ రిజిస్ట్రేషన్ చేసిన రూపొందించిన మేట్ మొబైల్ అప్లికేషన్ ద్వార పని ప్రదేశం దీగ్గర ఫేషియల్ రికగ్నిషన్ ద్వార హాజరు అయ్యే విధంగా చూడమని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. సందర్శనలో భాగంగా కల్లూరు ఉపాధి హామీ టి.ఏ ఎల్. రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సి.తిమ్మప్ప పాల్గొన్నారు.



# 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారానికి అధికారులు కృషి చేయాలి

**20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్**




**కర్నూలు, నంది పత్రిక......** 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారానికి అధికారులు కృషి చేయాలని 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు జిల్లాలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలుపై 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని 'వికసిత భారత్' గా తీర్చిదిద్దడం ప్రధాని లక్ష్యం అన్నారు. అలాగే 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర గా రూపొందించి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చి దిద్దాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. వికసిత భారత్ నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.. ఆ దిశగా అన్ని శాఖల అధికారులు పని చేయాలని చైర్మన్ ఆదేశించారు.గత కర్నూలు జిల్లా సమీక్షా సమావేశంలో లేవనెత్తిన ఒక అత్యంత కీలకమైన అంశం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పరిపాలనలో మార్పుకు దారితీసిందన్నారు. 2019 నుండి 2024 మధ్య కాలంలో మున్సిపల్ కార్పొరేషన్ నిధులను జఖీమీా నుండి మళ్లించకుండా మున్సిపల్ కార్పొరేషన్లే నేరుగా ఆ నిధులే వినియోగించుకునేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల అన్ని జిల్లాలోనీ మున్సిపాల్టీల్లో ఇబ్బందికర పరిస్థితులు పోయాయన్నారు.కోడుమూరు లో చేనేత కార్మికుల నుండి వచ్చిన +× ట్యాగ్ డిమాండ్ తీర్చేందుకు ప్రభుత్వానికి ఒక లేఖ రాసి, త్వరగా పూర్తి చేయమని కోరడం జరిగిందన్నారు. అలాగే మాస్టర్ వీవర్స్ కు సరిపడా పెట్టుబడి అందడం లేదని, అందుకోసం ూఎ+ మోడల్ లో 20 మంది చొప్పున ఒక గ్రూప్ గా చేసి, రుణాలు, ఆర్థిక సాయం అందిస్తే వారి జీవితాలు మారే అవకాశం ఉందన్నారు. చేనేత కార్మికులు నిరంతరం పని చేయడం వల్ల వారి కంటి చూపు త్వరగా దెబ్బతినే అవకాశం ఉండడంతో పాటు, పనిలో ఉపయోగించే రసాయనాల వల్ల ఊపిరితిత్తుల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. రోజుకు 8 నుండి 9 గంటల పాటు ఒకే చోట కూర్చుని మగ్గంపై పని చేయడం వల్ల ఎముకలు మరియు కీళ్లకు సంబంధించిన (ఆర్థోపెడిక్) సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 'ఎన్టీఆర్ వైద్య సేవ' ద్వారా వీరికి ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. అయితే, సమస్య వచ్చిన తర్వాత చికిత్స అందించడం కంటే, ముందుగానే గుర్తించే 'నివారణ చర్యలు'చేపట్టడం ముఖ్యం అన్నారు. చిన్న పిల్లలకు పాఠశాలల్లో స్క్రీనింగ్ టెస్టులు చేసినట్లుగానే, చేనేత కార్మికులకు కూడా ప్రతి 3 లేదా 6 నెలలకు ఒకసారి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అర్థం చేసుకుని పరిష్కరించాలన్నారు. 2019-24 మధ్య కాలంలో జల్ జీవన్ మిషన్ అమలులో తీవ్ర లోపాలు ఉన్నాయని చైర్మన్ తెలిపారు..ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 97 లక్షల గ్రామీణ గృహాలు ఉన్నాయని, ఆగస్టు 15, 2019 నాటికి దేశవ్యాప్తంగా సగటున 17% కంటే తక్కువ (16.75%) కనెక్షన్లు ఉంటే, ఆంధ్రప్రదేశ్ 32% తో మెరుగైన స్థితిలో ఉండేదన్నారు. డిసెంబర్ 2022 నాటికి దేశ సగటు 65% నుండి 70% కు పెరిగినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ కేవలం 35% కు మాత్రమే చేరుకుందని, మూడేళ్లలో కేవలం 3% వృద్ధి చెందిందన్నారు. డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదట జల జీవన్ మిషన్‌పై దృష్టి సారించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నీటి వనరులు, పైపులైన్ కనెక్షన్ల పరిస్థితిని మ్యాపింగ్ చేయించారన్నారు. గత ప్రభుత్వం కేవలం 27,000 కోట్లు కేటాయించగా, క్షేత్రస్థాయిలో శాశ్వత పరిష్కారం కోసం దాదాపు 81,000 కోట్లు అవసరమని గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన నివేదికల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం స్పందించి, దేశవ్యాప్తంగా జల జీవన్ మిషన్ బడ్జెట్‌ను 3,75,000 కోట్ల నుండి 8,60,000 కోట్లకు పెంచిందన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించే లక్ష్యం నెరవేరుతుందన్నారు.వి.బి.జీ రామ్ జీపథకంలో గతంలో ఉన్న ఉపాధి హామీ పథకం కంటే మరిన్ని అంశాలను జోడించారన్నారు. కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ఉపాధి హామీ కోసం 86,000 కోట్లు కేటాయించగా, ఈసారి ఆ మొత్తాన్ని 12% పెంచి 96,000 కోట్లకు పెంచిందన్నారు. గతంలో జరిగిన మెజర్మెంట్ లోపాలను అరికట్టడానికి ఇప్పుడు ప జియో-ట్యాగింగ్ మరియు ఆన్‌లైన్ ట్రాకింగ్ వంటి సాంకేతికతను ఉపయోగిస్తున్నారని, దీనివల్ల నిధుల దుర్వినియోగం తగ్గుతుందన్నారు. కొత్త సంస్కరణల ప్రకారం, పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచడం మరియు అందులో 60 రోజులను వ్యవసాయ పనులకు కేటాయించడం ద్వారా రైతులకు మరియు కూలీలకు మేలు జరుగుతుందన్నారు. గతంతో పోలిస్తే బడ్జెట్ కేటాయింపులను 10,000 కోట్లు పెంచారన్నారు. ఇందులో కేంద్రం వాటా 60% కాగా, రాష్ట్ర ప్రభుత్వం 40% భరించాల్సి ఉంటుందన్నారు. ూవీ సూర్యఘర్ & ూవీ కుసుమ్ సౌరశక్తి (రూఫ్-టాప్ సోలార్) వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా మరియు బీసీలకు అదనంగా 20,000 వరకు రాయితీలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. అద్భుతమైన మానవ వనరులు, ఆరోగ్యకరంగా ఉన్నప్పుడు మాత్రమే మనం మాట్లాడే స్వర్ణాంధ్ర గాని, వికసిత్ భారత్ గాని సాధ్యమవుతుందని చైర్మన్ పేర్కొన్నారు.


# రోడ్డు పనులను పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ డిఇ



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 8 :** రోడ్ల నాణ్యత విభాగం( క్వాలిటీ కంట్రోల్) డి ఈ పిట్టం సుధాకర్ రెడ్డి బుధవారం బండి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. బండి ఆత్మకూరు నుండి కాకనూరు వరకు వేసిన సిమెంటు రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణానికి 45 లక్షల రూపాయలు మంజూరు కాగా నెల రోజుల క్రితమే ఈ రోడ్డు నిర్మాణం పూర్తయింది. బండి ఆత్మకూరులో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పది లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డును నిర్మించడం జరిగింది. ఈ రోడ్డు నాణ్యత పనులను కూడా క్వాలిటీ కంట్రోల్ బృందం పరిశీలించింది. రోడ్డు పనులలో నాణ్యతను గుర్తించేందుకుగాను అక్కడక్కడ ఆధునిక యంత్రం ద్వారా శాంపిల్స్ ను తీసుకున్నారు. ఈ శాంపిల్స్ ను పరిశోధన కేంద్రానికి పంపించడం జరుగుతుందని, ఇందులో సిమెంటు, కంకర ఏ మేరకు వాడారో అన్న విషయాలను గుర్తించేందుకు శాంపిల్స్ ను సేకరించడం జరిగిందని డిఇ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటరాముడు, సచివాల ఇంజనీర్ చైతన్య సిబ్బందితోపాటు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి,సిద్దయ్య ఉన్నారు.

# డ్రాగన్ బోట్ పోటీల నిర్వహణలో ఏకపక్ష నిర్ణయం తగదు

**- ఏపీ డ్రాగన్ బోట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్ గుప్తా**



**కర్నూలు నంది పత్రిక....** రాజమండ్రిలో మే 30,31 తేదీల్లో జరిగే అంతర్జాతీయ డ్రాగన్ బోట్ లీగ్ పోటీల నిర్వహణ విషయంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని పోటీల నిర్వహణకు దిగడం సమంజసం కాదని ఏపీ డ్రాగన్ బోట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్ గుప్తా ఆరోపించారు.ఈ మేరకు కర్నూలు సమాచార శాఖ కార్యాలయం వద్ద ఉన్న మీడియా రూమ్ వద్ద ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయంగా డ్రాగన్ బోట్ పోటీలు గానీ,లీగ్ లను నిర్వహించాలంటే అంతర్జాతీయ డ్రాగన్ బోట్ ఫెడరేషన్ ఉందన్నారు.కానీ ఈ అసోసియేషన్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ది అవుట్ సైడ్స్ సంస్థ ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఇండియన్ కేయాకింగ్,కేనోయింగ్ అసోసియేషన్ లు సంయుక్తంగా ఇంటర్నేషనల్ డ్రాగన్ లీగ్ పోటీలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. భారతదేశంలో డ్రాగన్ బోట్ పోటీలను నిర్వహించేందుకు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ కు ఏసియన్ డ్రాగన్ బోట్ ఫెడరేషన్, అంతర్జాతీయ డ్రాగన్ బోట్ ఫెడరేషన్ అధికారిక గుర్తింపు ఇచ్చిందని వెల్లడించారు.భారత్ లో 13 ఏళ్లుగా డ్రాగన్ బోట్ ఇండియా,ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పోటీలను నిర్వహించి ఏసియా, అంతర్జాతీయ పోటీలకు అధికారికంగా జట్లను పంపినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారులు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ తో పాటు ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ కు సమాచారం అందించి పోటీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.లేదంటే ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలతో పోటీలు నిర్వహిస్తే ఊరుకోమన్నారు.ఇప్పటికైనా తమతో సంప్రదింపులు చేసి పోటీలు నిర్వహించాలని,లేకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

# మంత్రి పేరో, మా ఫోటోలో చూపిస్తే నమ్మకండి

**ఉద్యోగాల పేరుతో ప్రలోభ పెడితే పోలీసులకు పట్టించండి**

**కోర్టు ఉద్యోగాల నియామకాల్లో పైరవీలకు తావులేదు**

**కోర్టు ఉద్యోగాల పేరుతో ఎవరైనా మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హెచ్చరిక**



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 8 ( నంది పత్రిక )** నంద్యాల... రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ఆదేశాల మేరకు, బుధవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 96 నూతన కోర్టులను మంజూరు చేశారని . ఇందులో భాగంగా నంద్యాల జిల్లాకు 4 కోర్టులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కోర్టుల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1734 పోస్టులను ప్రభుత్వం విడుదల చేసిందని . ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, ప్రభుత్వ నియమ నిబంధనలు మరియు రోస్టర్ విధానం అనుసరించి అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ ఉద్యోగాల పేరుతో కొందరు మధ్యవర్తులు లేదా దళారులు అమాయక యువతను మోసం చేసే అవకాశం ఉందని . మంత్రి ఫరూక్ గారి పేరు గాని, నా పేరు (ఫిరోజ్), ఫయాజ్ లేదా మా కుటుంబ సభ్యుల పేర్లు చెప్పి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే నమ్మకండి. మాతో దిగిన ఫోటోలను చూపించి, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికే ప్రలోభాలకు గురికావద్దు అని ఫిరోజ్ స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినా లేదా ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. తప్పుడు మార్గాల్లో ఉద్యోగాలు వస్తాయని ఆశపడి నిరుద్యోగులు తమ జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు.

# పంచాయతీల వైపు పరుగులు తీస్తున్న స్పెషలాఫీసర్ పురుషోత్తం






**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 8:** విధి నిర్వహణలో చిత్తశుద్ధికి నిలువెత్తు నిదర్శనం స్పెషలాఫీసర్ అన్నం పురుషోత్తం. ప్రభుత్వం నుండి స్పెషల్ ఆఫీసర్ గా నియామకపు ఆదేశాలు వచ్చింది తడువుగా గ్రామాల వైపు పరుగులు తీస్తూ సచివాలయ సిబ్బందిని చైతన్య పరుస్తున్నారు. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న అన్నం పురుషోత్తమును లింగాపురం నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు జారీ అయిన తక్షణమే పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం లింగాపురం గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ పశువులకు సంబంధించిన తొట్టె పైపులైను శిథిలం కావడంతో, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ ఖాజా హుస్సేన్ ను పిలిపించి మరమ్మతులు చేయించే పనులకు పూనుకున్నారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. వేసవి కావడంతో గ్రామాలలో త్రాగునీటి సమస్య ఏర్పడే పరిస్థితులు ఉంటాయని ఈ విషయంపై శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకుకు సంబంధించిన విద్యుత్ మోటార్లు రిపేరీ కి వస్తే వాటిని వెంటనే మరమ్మతు చేయించాలని పేర్కొన్నారు. అనంతరం నారాయణపురం గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ప్రోక్కు లైనర్ ద్వారా చేపడుతున్న శానిటేషన్ పనులను ఆయన పరిశీలించారు. గ్రామాలలో ఏదైనా సమస్యలు ఏర్పడినప్పుడు తన దృష్టికీ తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం సచివాలయం సిబ్బందికి సూచించారు.

**స్పెషల్ ఆఫీసర్ల అలసత్వం** బండి ఆత్మకూరు మండలంలో పలు గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకం జరిగి ఐదు రోజులు అవుతున్నప్పటికీ అధికారులు గ్రామాల వైపు దృష్టి సారించడం లేదు. మండల స్థాయిలో పనిచేస్తున్న ఎంపీడీవో తాసిల్దార్, పశు వైద్య అధికారులతో పాటు డిప్యూటీ ఎంపీడీవోలను గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. మండలంలో ఒక స్పెషల్ ఆఫీసర్ మినహా మరే అధికారి గ్రామాలపై దృష్టి సారించడం లేదు గ్రామాలలో శానిటేషన్, నీటి ఎద్దడి, విద్యుత్ మోటార్ల మరమ్మతులతో పాటు గ్రామ సమస్యలపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది. ఏ కోడూరు, సంత జుటూరు తదితర గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తుతూ ఉందని ఫిర్యాదులు అందుతూ ఉన్నాయి. ఈర్నపాడు, కడమల కాలువ గ్రామపంచాయతీలలో ఐదు నెలలుగా కార్యదర్శులు లేక అభివృద్ధి కుంటు పడింది. ఈ రెండు గ్రామాలలో ఏర్పడిన సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## బిఎస్ఎన్ఎల్ ఫ్రీడం ప్లాన్ ఆఫర్ (4జి సిమ్ కేవలం 1/- కే ) తిరిగి ప్రవేశం.

**ఏప్రిల్ 30 వరకు గడువు పొడిగింపు.**

**కర్నూలు నంది పత్రిక.....** బిఎస్ఎన్ఎల్ గత ఆగస్టు లో స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా ప్రవేశపెట్టిన ఫ్రీడమ్ ప్లాన్ ఆఫర్ ను వినియోగదారుల నుండి వస్తున్న అధిక డిమాండ్ కు అనుగుణంగా ఫ్రీడమ్ ప్లాన్ ఆఫర్ ను తిరిగి ప్రవేశ పెట్టడం జరిగిందని మరియు ఏప్రిల్ 30 వరకు గడువును పొడిగించిందని, కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఫ్రీడమ్ ప్లాన్ లేదా ఆజాది కా ఆఫర్ ద్వారా వినియోగదారులకు ఉచితంగా 4 జి సిమ్ ను ఇస్తూ కేవలం రూ .1/ – రీచార్జ్ ద్వారా 30 రోజులపాటు ప్రతిరోజు 2 జిబి డేటా, అపరిమితమైన వాయిస్ కాల్స్ మరియు 100 ఎస్ఎంఎస్ లు పొందవచ్చని ; ఈ ఆఫర్ కొత్తగా సిమ్ తీసుకునే వారికి మరియు బిఎస్ఎన్ఎల్ కు పోర్ట్ అయ్యే వారికి వర్తిస్తుందనితెలిపారు.వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రము లేదా రిటైలర్ను సందర్శించి ఈ ఆఫర్ ను పొందగలరు అని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ తెలియజేశారు.

## పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 8(నంది పత్రిక ):**పోరుమామిళ్ల పంచాయతీలో పారిశుద్ధ్యం మెరుగుకు సిబ్బంది అధికారులు సమిష్టిగా కష్టపడాలని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయం పరిధిలోని శ్రీ శక్తి భవన్లో పోరుమామిళ్ల పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో నిధులను పారదర్శకంగా ఖర్చు చేయడంతో పాటు తాగునీరు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తమకు కేటాయించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం విధుల్లో తప్పక పాల్గొనాలని చెప్పారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీరిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పనిచేయని వారికి జీతాలు నిలిపివేయాలని ఆదేశించారు. ప్రతిరోజు నిరంతర పర్యవేక్షణ చేస్తూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. క్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, పోరుమామిళ్ల పిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

**మంత్రి బీ.సీ.జనార్దన్ రెడ్డి రైతుల పక్షమా?**
**ఫ్యాక్టరీ యాజమాన్యం పక్షమా ?**
**10న శాంతియుతంగా జరిగే**
**ఆందోళనను జయప్రదం చేయండి**
**పోలీసులు ఆంక్షలు విధించిన రాంకో**
**సిమెంట్ ఫ్యాక్టరీ ముట్టడిస్తాం.**
**భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)**



**బేతంచెర్ల ఏప్రిల్ 8 ( నంది పత్రిక).** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల పరిధిలోగల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వెదజల్లే కాలుష్యం వలన పక్కన ఉన్న భూములలో పంటలు నష్టపోతున్న రైతులకు న్యాయం చేయాలని సీపీఐ, ఏపీ.రైతు సంఘం ఈనెల 10న చేపడుతున్న ఆందోళనా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్.యన్న, మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు లు పిలుపునిచ్చారు. కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వలన నష్టపోయిన రైతులకు జీవనోపాధి కల్పించాలని, జీవో నెంబర్ 291 ప్రకారం 75% స్థానికులకే సిమెంటు పరిశ్రమలలో ఉద్యోగాలు మరియు ఉపాధి కల్పించాలని, 2013 భూసేకరణం చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు 20 సంవత్సరాల ఆర్థిక సహాయంను కంపెనీలు అందించాలని, భూములు ఇచ్చిన రైతులకు ఉద్యోగం ఇవ్వని పక్షంలో యాజమాన్యం ప్రతి నెల పింఛన్ ఇవ్వాలనే డిమాండ్లతో, ఈనెల 10న రైతులకు మద్దతుగా ధర్నా చేస్తుంటే, తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారంను అడ్డుపెట్టుకొని,ఫ్యాక్టరీ యాజమాన్యానికి అమ్ముడుపోయి, వత్తాసు పలుకుతూ వారి స్వలాభం కోసం రైతులు చేస్తున్న ధర్నాను అడ్డుకుంటామనడం నీతి మాలిన చర్య అని విమర్శించారు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు కూడా మానవత్వంతో ఆలోచించి, రైతుల న్యాయమైన సమస్యలను పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. ఏది ఏమైనా మంత్రి, అధికార యంత్రాంగం చొరవ తీసుకొని,కొలిమిగుండ్ల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తక్షణమే నష్ట పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా జరిగే ఆందోళనకు పార్టీ శ్రేణులు, రైతులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## వడదెబ్బ మరియు కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు



**బద్వేల్, ఏప్రిల్ 8 (నంది పత్రిక ):**బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోయలవారి పల్లె లో వడదెబ్బ మరియు కీటక జనని వ్యాధుల పైన డాక్టర్ వై. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరము మరియు అవగాహన సదస్సులు మరియు లార్వా సర్వే ఫీవర్ సర్వే చేపట్టడం అయినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వై శ్రీనివాసలు మాట్లాడుతూ వేసవి కాలము తీవ్రంగా ఎండ ఉండటం వలన ఉదయమునే బయట పనులన్నీ ముగించుకొని ఇంటికి చేరవాలని అదేవిధంగా వడదెబ్బకు గురి అయినటువంటి వారు వెంటనే వైద్య చికిత్సలు చేపించుకోవాలని మీకు అందుబాటులో ఉన్నటువంటి ఓఆర్ఎస్ పెకెట్స్ మరియు మంచిగా చల్లని పానీయములు తీసుకొని సురక్షితంగా ఉందని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకొని వేడి ఆహారము మరియు సురక్షితమైన నీటిని త్రాగి వ్యాధులు రాకుండా చూసుకోవాలని ప్రజలకు వైద్య సిబ్బందికి అవగాహన కల్పించడం అయినది.ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 75 మందికి చిన్న వ్యాధుల చికిత్సలు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ 25 మందికి వివిధ రక్త పరీక్షలు చేయడమైనది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసురు బి.వెంగ య్య వి.జనార్దన్ రావు హెల్త్ అసిస్టెంట్ వడదెబ్బ పైన సీజనల్ వ్యాధులైనటువంటి డెంగు మలేరియా చికెన్ గున్యా డయోరియా, పైన ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడమైనది. అనంతరము ప్రతి గృహమును దర్శించి లార్వా మరియు ఫీవర్ సర్వే పరిశీలించడమైనది ఈ కార్యక్రమం నందు ఏ. ఎన్. యం ఈశ్వరమ్మ ఆశా కార్యకర్తలు సుజాత గోపాలమ్మ పాల్గొనడం అయినది.

# "అంగవైకల్యం అడ్డు కాదు



**సిరివెళ్ల(నంది పత్రిక)**ప్రోత్సాహం ఉంటే ప్రతిభ రాష్ట్ర స్థాయికి" నంద్యాల జిల్లా అయ్యలూరులోని ూఎ= ఇంజినీరింగ్ కాలేజ్ కు చెందిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి పీ. భరత్ కుమార్ డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ క్రీడలో ప్రతిభ చూపుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభా కనబరిచిన పి.భరత్ కుమార్ కు ఏప్రిల్ 11, 12 లో జరుగు తేదీలలో విజయవాడ నగరంలో జరిగే డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. శారీరక అంగవైకల్యం ఉన్నప్పటికీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా కళాశాల ఎం.డి. దినేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై. హరిప్రసాద్ రెడ్డి, ఎ&ూ శ్రీ నరసింహరావు, పీ.డి. విల్సన్ కుమార్ భరత్ కుమార్ ను అభినందిస్తూ, "అంగవైకల్యం అడ్డు కాదు సరైన ప్రోత్సాహం ఉంటే ప్రతిభ ఎక్కడికైనా చేరుతుంది" అని పేర్కొన్నారు. భరత్ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## ఉంగరానిగుండ్ల సర్పంచ్ శాంతమ్మ మృతి పట్ల కోట్ల సుజాతమ్మ సంతాపం



**నందిపత్రిక –డోన్** డోన్ మండలం ఉంగరానిగుండ్ల గ్రామ సర్పంచ్ చిన్నమద్ది వారి అమ్మ శాంతమ్మ బుధవారం మరణించడం పట్ల డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శాంతమ్మ మరణం ఆ గ్రామానికి మరియు వారి కుటుంబానికి తీరని లోటని ఆమె పేర్కొన్నారు.శాంతమ్మ మరణవార్త తెలిసిన వెంటనే కోట్ల సుజాతమ్మ ఉంగరానిగుండ్ల గ్రామంలోని వారి నివాసానికి చేరుకున్నారు. సర్పంచ్ పార్థివ దేహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శాంతమ్మ కుటుంబ సభ్యులను సుజాతమ్మ పరామర్శించారు. వారిని ఓదార్చుతూ, పుత్రశోకంలో ఉన్న కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గత్యంతరం లేకే అమెరికా దిగొచ్చింది: భారత్‌లో ఇరాన్ రాయబారి

యుద్ధాన్ని కొనసాగించలేక, మరిన్ని నష్టాలు తప్పవని గ్రహించే అమెరికా కాల్పుల విరమణ ప్రకటించిందని భారత్‌లోని ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది అమెరికా స్వచ్ఛందంగా తీసుకున్న నిర్ణయం కాదని, గత్యంతరం లేని పరిస్థితుల్లోనే ఈ నిర్ణయానికి వచ్చిందని బుధవారం ఆయన స్పష్టం చేశారు. "యుద్ధాన్ని కొనసాగించే శక్తి లేకపోవడంతో అమెరికా కాల్పుల విరమణ ప్రకటించాల్సి వచ్చింది. వారు ఒక పెద్ద తప్పు చేశారు. గత 41 రోజులుగా యుద్ధాన్ని ఆపాలని ప్రయత్నించినా వారి వల్ల కాలేదు.

## మధురానగర్ లో దోమల నివారణకు మందు స్ప్రే..

**ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది..దుర్వాసన వెదజల్లుతుంది.**

**మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సమయపాలన సరిలేదు.**

**3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణరెడ్డి**







**నెల్లూరు నంది పత్రిక ఏప్రిల్ 08 :** నెల్లూరు సిటీ పరిధిలోని మూడవ డివిజన్లో గల మధురానగర్ లో నగర వైసిపి ఇన్చార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మూడవ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మురుగు నీటి కాలువలలో తీవ్రస్థాయిలో విజృంభిస్తున్న దోమలపై మందు పిచకారీ చేసి మురుగు నీటి కాలువలలో స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా మూడవ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ మధుర నగర్ పరిసర ప్రాంతాలలో చెత్త బండి సరిగా రావడం లేదని ఎక్కడి చెత్త అక్కడే పేరుకొని పోయి దుర్వాసన వెదజల్లుతు అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే నెల్లూరు పురపాలక సంగం చర్యలు తీసుకోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను పరిషరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌమార దశలో గర్భధారణను అరికడదాం

# బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం."

### కౌమార దశలో గర్భధారణ బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదం - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**కౌమార దశలో గర్భధారణను అరికడదాం – బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కౌమార దశలో గర్భం దాల్చడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు మరియు అవగాహన లోపం కారణంగా తక్కువ వయసులోనే గర్భం దాల్చడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదకరమని కలెక్టర్ పేర్కొన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. బాల్య వివాహాలను అరికట్టడం మరియు టీనేజ్ గర్భధారణ వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రజలను చైతన్యపరచాలన్నారు. లైంగిక అవగాహన లోపం, బాల్య వివాహాలు, పేదరికం, సరైన తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల విద్యను ప్రోత్సహించడం, అనుమానాస్పద సంఘటనలపై తక్షణమే అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, డి ఎమ్ హెచ్ ఓ డా.కామేశ్వర రావు, ఇమ్యునైజేషన్ అధికారి డా.ఉమ, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కో ఆర్డినేటర్ డా.భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 8:** బండి ఆత్మకూరు మండలంలో జనాభా లెక్కలు 2027 లో భాగంగా ఎన్యు మరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ పద్మావతమ్మ బుధవారం తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను మూడు బ్యాచులుగా విభజించి మండే ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు మొదటి బ్యాచ్ కీ, 15 నుండి 17వ తేదీ వరకు రెండవ బ్యాచ్ కి, 21 నుండి 23వ తేదీ వరకు మూడవ బ్యాచ్ కు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో 92 మంది ఎన్యుమరేటర్లు, 16 మంది సూపర్వైజర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమానికి ఇద్దరు ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొని శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. తమకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు శిక్షణలో పాల్గొనాలని తహసిల్దార్ మరియు చార్జి సెన్సస్ ఆఫీసర్ పద్మావతమ్మ ఆదేశించారు.

# ప్రజల దాహార్తి కోసం నూతన మోటార్ పంపు ఏర్పాటు

### సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో ఎస్టీ కాలనీ యందు వాటర్ పంపు పనిచేయక పోవడంతో ఎస్టీ కాలనీవాసులు ఈ వేసవిలో మంచినీటి కోసం ఎన్నో అగచాట్లు పడుతున్నారని గమనించిన మహాదేవపురం టిడిపి ఇన్చార్జ్ పి, ఎ, సి,య స్ డైరెక్టర్ వెలుగోడు మహేష్ తక్షణమే స్పందించి నూతనంగా వాటర్ మోటర్ పంపును ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా ఇప్పుడు ఉన్నటువంటి ఎండలు చాలా ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఈ వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను కాలవలకు, నీటి కుంటలకు, బావులకు, ఈత కొట్టడానికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తమ పిల్లలపై శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ లీడర్ డి చిన్న, రమణ, బాలాజీ, ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్, జగ్జీవన్ రామ్ అందరివాళ్లు విశ్వ హిందూ పరిషత్



**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 8 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో విశ్వ హిందూ పరిషత్ కార్యాలయం లో సామాజిక సమరసత సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ వినాయకరావు దేశ్ పాండే పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....** డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వారు కాదని,వారు యావత్ భారతదేశానికి చెందినటువంటి అభిమాన నాయకుడని, యావత్ భారతజాతిని జాతీయత భావముతో ముందుకు నడిపిన నాయకుడు అంబేద్కర్ అని, బలవంతపు మతమార్పిడులను ప్రోత్సహించటం భారతదేశనికి మంచిది కాదని స్వతంత్ర రాక పూర్వమే బాహాటంగా చెప్పిన ఏకైక నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ 50 సంవత్సరాలు వరుసగా ఎంపీగా ఉంటూ ప్రపంచ రికార్డును సృష్టించారు వారు కూడా సామాజిక సమరసత కోసం పోరాడారు. దాంతోపాటు బలవంతపు మతమార్పిడులను వారు అడ్డుకున్నారు వారు బాల్యం నుంచే అంటరానితనాన్ని ఎదిరించారు అంతటి గొప్ప వ్యక్తి ఏ ఒక్క కులానికి ఏ ఒక్క మతానికి ఆపాదించడం సరికాదని బాబు జగ్జీవన్ ప్రజా నాయకుడని వారు కొనియాడారు.

బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను విశ్వ హిందూ పరిషత్ పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం చేస్తుందని,గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత వైభవోపేతంగా చేయబోతుందని ప్రాంత ఉపాధ్యక్షులు ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షులు బెనర్జీ మాట్లాడుతూ మతం మారి వెళ్లిన దళిత సోదరులు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని స్వధర్మం కంటే మించింది మరేది లేదని ప్రపంచంలో భారతదేశం అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉండాలంటే బలవంతపు మతమార్పిడులు ఉండకూడదని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ కుల సంఘాల నాయకులు, రిటైల్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు విశ్వ హిందూ పరిషత్ జిల్లా మరియు ప్రఖండ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతికి కొనసాగుతున్న ఎంపిక పరీక్షలు ...

### జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన...

### ఐజీ / అనంతపురం రేంజ్ ఇంచార్జి డీఐజీ డాక్టర్ షెముషి ఐపిఎస్ ,

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

### కర్నూలు ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు మండలం, దిన్నదేవరపాడు దగ్గర ఉన్న జిల్లా పోలీసు శిక్షణా కేంద్రంలో కొనసాగుతున్న సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతి ఎంపిక పరీక్షలను బుధవారం ఐజీ / అనంతపురం రేంజ్ ఇంచార్జి డీఐజీ డాక్టర్ షెముషి ఐపిఎస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , కర్నూలు ఎపిఎస్పీ రెండవ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ ఐపియస్ లు పరిశీలించారు. రాయలసీమ జోన్ పరిధిలోని ఎఎస్సైలు మొత్తం 72 మంది ఈ ఎస్సై పదోన్నతి కి బుధవారం ఔట్ డోర్ పరీక్షలు నిర్వహించారు.డ్రిల్లు, ఆయుధాల పై పరిజ్ఞానం , నేర స్థల పరిశీలన, మౌఖిక పరీక్ష(ఓరల్ టెస్ట్) తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించారు. మంగళ వారం ఇండోర్ పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల నిర్వహణకు డిటిసి ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా , డిటిసి వైస్ ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ భద్రత , నిర్వహణ ఏర్పాట్లు చేపట్టారు. ఆయా పరీక్షలలో ప్రతిభ కనబరచిన వారికి సబ్ ఇన్ స్పెక్టర్ లుగా పదోన్నతులు కల్పిస్తారు. ఈ పరీక్షల నిర్వహణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ / డిటిసి ప్రిన్సిపాల్ శ్రీ హుస్సేన్ పీరా , కర్నూలు డిటిసి డిఎస్పీ / వైస్ ప్రిన్సిపాల్ దుర్గప్రసాద్ , డిఎస్పీ లు శ్రీనివాసులు, కరీం , సూర్యనారాయణ రెడ్డి, పోలీసు వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , నన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నందిని, కర్నూలు రేంజ్ డిఐజి మేనేజర్ రత్నప్రకాష్, సిఐలు , ఎస్సై లు , డిఐజి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి!

### ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగులకు నెలకు 3 వేల నిరుద్యోగ భృతి ఇవ్వలి

### అమరావతి రాజధాని ఫ్రీ జోన్ గా చేయాలి

**కర్నూలు నంది పత్రిక....** రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యల పరిష్కారం – ప్రభుత్వ శాఖలలో ఖాళీలను భర్తీ చేయడం- ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వడంలో రాష్ట్రము లోని కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొజ్జాడా యుగంధర్ విమర్శించాడు బుధవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మొజ్జాడా యుగంధర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్నత విద్యను పూర్తి చేసిన లక్షలాది మంది యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కూటమి నేత ఇప్పటి సకల శాఖ మాత్యులు తన యువగళం పాదయాత్రలో చెప్పిన రెండు లక్షల పైచిలుకు ప్రభుత్వ శాఖలలో ఖాళీలను మీరు అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువత కంటి తుడుపు చర్యగా కేవలం 10 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం కూటమి ప్రభుత్వ వెన్నుపోటు చర్యగా అభివర్ణించారు. అదేవిధంగా మీరు చెప్పిన రెండు లక్షల పైచిలుకు ఉద్యోగాలు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత పదవి విరమణ పొందిన వారి ఖాళీలను మీరు ఎవరితో భర్తీ చేసారో, అందుకు సంబందించిన నోటిఫికేషన్ వివరాలు వెల్లడించే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని శాఖల పోస్టులను భర్తీ చేసే విదంగా దాదాపు రెండు లక్షల 30 వేల ఉద్యోగాలతో సమగ్ర మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



అలాగే పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 19,000 పోస్టులను భర్తీ చేసి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని, ఇతర అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేసారు నేడు కూటమి ప్రభుత్వం అమరావతి రాజధానికి గెజిట్ నోటిఫికేషన్ విడుదలైందని సంబరాలు చేసుకుంటూ ప్రజలను అభ్యపెడుతున్నారని , గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసేదానిపై ఉన్న పట్టుదల ప్రత్యేక హోదా విభజన హామీల పైన ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు ఇప్పుడైనా కూటమి ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయడం కాకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించి అన్ని జిల్లాల అభ్యర్థులకు రాష్ట్ర రాజధానిలో ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా అమరావతి ఫ్రీ జోన్ గా డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ శ్రీరాములు, కె శ్రీనివాసులు మాట్లాడుతూ ఓర్వకల్లు పారిశ్రామిక హక్కులు ఏర్పాటయ్యే పరిశ్రమలలో స్థానిక యువతకే 75% ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా జీవో తీసుకురావాలని స్థానిక ప్రజాప్రతినిధులను వారి డిమాండ్ చేశారు దాంతోపాటు పత్తికొండ టమోటా జ్యూస్ పరిశ్రమ ఎన్నికల వాగ్దానంగానే మిగిలిపోతుంది తప్ప ముందు కదలడం లేదని దీనిపైన జిల్లా ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం విడనాడి టమోటా జ్యూస్ పరిశ్రమ ఏర్పాటు కోసం కృషి పరిశ్రమల స్థాపించి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి రమేష్, జిల్లా నాయకులు నాగరాజు సోమన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) తయారు చేయడం కు సహకరించండి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**కర్నూలు , నంది పత్రిక....**జిల్లా ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) తయారు చేసేందుకు సమాచారం అందించాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లోఆర్థిక అభివృద్ధి ప్రణాళిక రూపొందించడంపై సంబంధిత శాఖల అధికారులతో జేసీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక తయారు చేయటానికి పారిశ్రామిక వాడల లేఅవుట్ లు , జిల్లా ఇండస్ట్రియల్ జోన్ వివరాలు , క్లస్టర్ల సరిహద్దులు , సెమీ కండక్టర్, డ్రోన్ పరిశ్రమల మరియు ఇతర పరిశ్రమల స్థాపన వివరాలు , పరిశ్రమల కొరకు ప్రైవేటు మరియు ప్రభుత్వ భూముల వినియోగం వివరాలు, పరిశ్రమలకు అందించనున్న కరెంటు సౌకర్యం – వివిధ పద్ధతుల ద్వారా ఉత్పత్తి వాటి వివరాలు , జిల్లాలో నీటి లభ్యత పరిశ్రమలకు అందించే వాటా , జిల్లాలో ఉన్న నేషనల్ హైవేస్ మరియు ఇతర మార్గాల వివరాలు క్రొత్తగా ఏర్పాటు చేస్తున్న రోడ్ల వివరాలు , రాష్ట్రంలో జిల్లాలో ఉన్న నదుల , చెరువుల వివరాలు సంభవించే వరదల వివరాలు , వాతావరణ పరిస్థితులు మరియు కాలుష్య నివారణ కు తీసుకుంటున్న చర్యలు తదితర వివరాలు అందించవలసిందిగా అధికారులను కోరారు.ఈ సమావేశంలో అధికారులు జి ఎం ఇండస్ట్రీస్ అశోక్ కుమార్ , ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి , ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, ఎస్ ఈ ( ట్రాన్స్కో ప్రాజెక్ట్స్ )బాబు రాజేంద్ర, ఎస్ ఈ ఆపరేషన్ వెంకటేశ్వర్లు , ఎస్ ఈ ఇరిగేషన్ బాలచంద్రారెడ్డి , కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ , పొల్యూషన్ కంట్రోల్ ఈ ఈ కిషోర్ రెడ్డి, సి పి ఓ భారతి, ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ దీప్తి , కు డా ప్రాజెక్ట్ ఆఫీసర్ మోహన్ కుమార్ , అడిషనల్ మున్సిపల్ కమిషనర్ సతీష్ రెడ్డి , జెడ్ ఎం మధుసూదన్ మొదలగువారు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై హమాలీలకు ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలి

### -ఫేస్ యాప్ ను రద్దు చేయాలి..

### -హమాలీల ఖాతాల్లోనే నేరుగా కూలీ జమ చేయాలి

### సివిల్ సప్లై హమాలీల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం ముందు సివిల్ సప్లై హమాలీల ధర్నా

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 08. (నంది పత్రిక ):**సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఏపీ సివిల్ సప్లై హమాలీ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సివిల్ సప్లై హమాలీ యూనియన్ కార్యదర్శి గోపాల్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే ఎండి గౌస్ పీ వెంకట లింగం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మ దులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై హమాలీ కూలీల అగ్రిమెంటు ముగిసి మూడు నెలలు అయినా వారి కూలి రేట్లు పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తుంధీ పదిమంది హమాలీలు దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తూ ఉంటే వారందరికీ ఈఎస్ఐ అమలు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు.రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది హమాలీలు సివిల్ సప్లై లో పనిచేస్తున్నప్పటికీ వారికి పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉందని ఆరోపించారు

సివిల్ సప్లై గోడౌన్లు సొంత భవనాలు నిర్మించాలని కూలి రేట్లు పెంచాలని ఫేషియల్ యాప్ రద్దు చేయాలని పాత పద్ధతిలో ప్రతి హమాలీ ఖాతాలో కూలి జమ చేయాలని మాట్లాడినారు తదనంతరం డిమాండ్స్ తో ఉన్నటువంటి వినతి పత్రం డిఆర్ఓకి ఇవ్వడం

జరిగింది.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ (సిఐటియు) నాయకులు60 మంది పాల్గొన్నారు.



# నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి.



**ఆహార పదార్థాల్లో నాణ్యత, శుభ్రత పాటించాలి.**

**పారదర్శకంగా దుకాణాలు కేటాయింపు.**

**కమిషనర్ ఎన్.మౌర్య.**

**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8నంది పత్రిక** ఈట్ స్ట్రీట్ లో దుకాణాలు పొందిన వారు ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి వ్యాపారాలు నిర్వహించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య దుకాణదారులకు సూచించారు. భారత ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఈట్ స్ట్రీట్ లోని 14దుకాణాలకు బుధవారం కచ్చపి ఆడిటోరియంలో లక్కీ డ్రా నిర్వహించారు. కమిషనర్ ఎన్.మౌర్య స్వయంగా పాల్గొని లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన 14దుకాణాలకు పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహించామని తెలిపారు. ఇందులో 13దుకాణాలు లాటరీ ద్వారా అభ్యర్థులకు కేటాయించగా, 10వ నెంబర్ దుకాణం ఐ స్టోన్ కంపెనీకి నేరుగా కేటాయించామని తెలిపారు. దుకాణదారులు ఖచ్చితంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి సూచనల మేరకు ఆహార పదార్థాలు వినియోగించాలని తెలిపారు. దుకాణ దారులు నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని తెలిపారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగించరాదని, అధిక ధరలకు విక్రయించరాదని తెలిపారు. ఆరోగ్యంతో ఉన్న వారి చేతనే ఆహారం వండించడం, వడ్డించేలా చూడాలని తెలిపారు. ఆహార పదార్థాలతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి, పొడి చెత్త బుట్టలను వినియోగించాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించరాదని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహార నాణ్యత ప్రమాణాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులచే ప్రెసెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటేశ్వర్ రావు, జగదీష్, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



# మహానంది మండలం రెగ్యులర్ తహాశీల్దారుగా రమాదేవి

**మహానంది ఏప్రిల్ 08 (నంది పత్రిక):–** మహానంది మండలం తహాశీల్దారుగా పి.రమాదేవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ తహాశీల్దారుగా ఉన్న ఆమెకు తహాశీల్దారుగా పదోన్నతి లభించింది. ప్రస్తుతం మహానంది మండలంలో తాత్కాలిక తహాశీల్దారుగా(ఖీూజ ) పనిచేస్తున్న ఆమె పదోన్నతిపై రెగ్యులర్ తహాశీల్దారుగా మండలంలో విధులు నిర్వహించనున్నారు.



# ఆత్మకూరులో స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన సదస్సు




**ఆత్మకూరు, ఏప్రిల్ 8: ' (నంది పత్రిక)** స్వచ్ఛ సర్వేక్షణ్ 2025–26'లో భాగంగా ఆత్మకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ ఓబులేసు పాల్గొని, పబ్లిక్ హెల్త్ వర్కర్లకు వ్యక్తిగత మరియు పట్టణ పరిశుభ్రత ప్రాముఖ్యతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యాలను వివరించి, కార్మికులకు నూతన ఆప్రాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జీవన్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రాజెక్ట్ అనలిస్ట్ షాహిన్, వార్డు శానిటేషన్ & ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, మున్సిపల్ మేస్త్రీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**బనగానపల్లె ఏప్రిల్ 8నందిపత్రిక** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథక చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు పాదయాత్ర చేపట్టానున్నట్లు సీపీఐ బనగానపల్లె మండలం కార్యదర్శి శివయ్య తెలిపారు.బుధవారం శివయ్య మాట్లాడుతూ 10,12న జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని బనగానపల్లె మండలం ఫతేనగర్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు .అనంతరం మండల కార్యదర్శి శివయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి సంజీవులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసింది. దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేనట్టి విబిజి రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టింది గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇప్పటివరకు హక్కుగా పొందుతున్న ఉపాధిని పేదలు కోల్పోయే పరిస్థితులు దాపురించాయి గతంలో కేంద్రం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా 10% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేది నేడు రాష్ట్ర ప్రభుత్వం 40% ఖర్చు భరించాల్సి ఉన్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేసె ప్రమాదం ఉన్నది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ వారి ఆస్తులు పెంచుతూ మరో వైపు చట్టాలు మార్చి పేదల కడుపు కొట్టడానికి పూనుకున్నది ఐదేళ్లకొకసారి ప్రభుత్వాలు మారిన గ్రామీణ ప్రజల బాధలు తగ్గడం లేదు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులు అమలు గురించి ఉపన్యాసాలు తప్ప అమలు గురించి ఆలోచించడం లేదు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తీయడమంటేనే గాంధీజీ అంటేనే ఏ భావన ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలి గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఎంత కష్టమైనావో ఆ పథకంలో క్షేత్రస్థాయి పరిచయం ఉన్న వారికైనా తెలుస్తుంది గ్రామీణ ప్రాంత శ్రామికుల్లో 50 శాతానికి పైగా ఉపాధి హామీ పనులకు వస్తున్నారంటే వ్యవసాయ రంగం ఎంత తీవ్రమైన సంక్షోభంలో ఉందో అర్థం చేసుకోవచ్చు 2014లో మోడీ కేంద్రంలో అధికారం చేపట్టిన వాటి నుండి ఏటికేడాది ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించడంలో కోత పెడుతూ వచ్చారు పనులు చేసి మూడు నెలలు అవుతున్న ఉపాధి హామీ కార్మికులకు సరైన రీతిలో వారికి డబ్బులు అందడం లేదు కొత్త చట్టంలో 125 పరిధిలో కల్పిస్తామని పేర్కొనడం డాంబికాలు పలికిన రోజు వారి వేతనం 270 నుంచి 240 తగ్గించడం పుండు మీద కారం చల్లి భ్రమలు కల్పించడమే కావున దేశంలో మొట్టమొదట ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన బండ్లపల్లి గ్రామం వరకు జరిగే పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ గారు భారతీయ కేతు మజ్దూర్ యూనియన్ గుల్జార్ సింగ్ గోరియా జాతీయ కార్యదర్శి యస్ నిర్మల ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులుఅధ్యక్ష కార్యదర్శులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ సిహెచ్ కోటేశ్వరావు ఆవుల శేఖర్ పాల్గొంటారు కావున బనగానపల్లె మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ గ్రామం క్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఏలేశ్వరమ్మ ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు




# శిశు గృహం ద్వారా రెండవ ఆడ శిశువు దత్తత చట్టబద్ధ దత్తతను ప్రోత్సహించాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 8,నంది పత్రిక** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కేంద్రంగా శిశు గృహం ఏర్పాటు చేసిన అనంతరం ప్రత్యేక దత్తత విభాగం ద్వారా రెండవ ఆడ శిశువును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా దత్తత ఇవ్వడం జరిగింది స్థానిక కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న 9 నెలల ఆడ శిశువును విజయవాడకు చెందిన దంపతులు బుధవారం చట్టబద్ధంగా దత్తత తీసుకున్నారు. ఈ దంపతులు 2022 సంవత్సరంలో సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పోర్టల్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగా, 2026 మార్చి 6న దత్తత ప్రక్రియకు రిజర్వేషన్ పొందారు. ఇద్దరూ ఉద్యోగులు అయిన ఈ దంపతులు శిశువును దత్తత తీసుకోవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దత్తత తీసుకున్న పిల్లలను కన్నబిడ్డలుగా భావించి ప్రేమతో పెంచాలని, వారికి మంచి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు అందేలా చూసుకోవాలని దంపతులకు సూచించారు. శిశు గృహం ద్వారా సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ పోర్టల్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని పిల్లలు లేని దంపతులు చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలని సూచించారు. దేశవ్యాప్తంగా దత్తత ప్రక్రియ సమర్థవంతంగా అమలవుతోందని, ఈ విధానం ద్వారా అనాథ పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం లభిస్తుందని, వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించవచ్చని తెలిపారు. ఇటీవల చట్టవ్యతిరేకంగా పిల్లలను కొనుగోలు చేయడం, అమ్మడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇటువంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ చట్టబద్ధమైన దత్తత విధానాన్ని మాత్రమే అనుసరించాలని కోరారు. దత్తత అనంతరం పిల్లల యోగక్షేమాలను తెలుసుకునేందుకు పోస్ట్ అడాప్షన్ ఫాలో–అప్ ప్రక్రియను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని, ఫాలో–అప్ నివేదికలను సంబంధిత కేరింగ్స్ పోర్టల్‌లో అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, శిశు గృహ మేనేజర్ స్వాతి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధాంతం ఘాట్ వద్ద "గోదావరి మోక్ష దామం" నిర్మాణానికి భూమి పూజ

**సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో**

**ఆధునిక సౌకర్యాలతో నిర్మాణం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8నంది పత్రిక** పెనుగొండ మండలంలోని సిద్ధాంతం ఘాట్ వద్ద ఉన్న శ్రీ కేదారేశ్వర స్వామి ఆలయానికి ఆనుకుని ఉన్న స్మశాన వాటిక స్థలంలో "గోదావరి మోక్ష దామం" పేరిట నిర్మాణానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ ను సాంప్రదాయబద్ధంగా స్వాగతించి, ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు అందించారు. ఆలయంలో సంప్రోక్షణ చేసిన పవిత్ర జలాన్ని మోక్ష దామం నిర్మాణం జరగనున్న ప్రదేశంలో చల్లి శుభారంభం చేశారు. అలాగే కార్యక్రమం సందర్భంగా ప్రాంగణంలో మొక్కలు నాటారు. "గోదావరి మోక్ష దామం" ను సుమారు రూ. 3 కోట్ల వ్యయంతో, 62 సెంట్ల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక ప్రజలకు అంత్యక్రియల కోసం శుభ్రమైన, సక్రమమైన మరియు ఆధునిక సౌకర్యాలు కల్పించబడతాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ పితాని వెంకట్, ముత్యాల సత్యనారాయణ, ప్రధానార్చకులు వెల్లవలపల్లి జానకి రామయ్య శర్మ, వెల్లవలపల్లి సాయి కృష్ణ, గోదావరి మోక్ష దామం కమిటీ అధ్యక్షులు కవిటం శ్రీను, ఉపాధ్యక్షులు కొండపల్లి సత్యనారాయణ, కోశాధికారి రాంబాబు, జనరల్ సెక్రటరీ దార్లంక మారుతి, సభ్యులు కర్రీ వీర వెంకట సత్యనారాయణ, బబ్బుల శ్రీను, వి. రాంబాబు, కడలి సత్యనారాయణ, కొర్లపాటి విజయరామరాజు, కట్ట శ్రీను, కౌరు శ్రీరామమూర్తి, అప్పలపాటి శాంత, తానేటి మాధవ్, ఉప్పలపాటి చంటి, శ్రీనివాసరాజు మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు..

# ఫేస్ ఫోర్ రీ సర్వే కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8,నంది పత్రిక** జిల్లాలో జరుగుతున్న ఫేస్ ఫోర్ రీ సర్వే కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. పోడూరు తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నిర్వహణ, రికార్డుల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రీ సర్వే ఫేజ్ 1, 2, 3, 4 అమలు పురోగతిపై సమగ్రంగా పరిశీలించారు. ఇప్పటికే పూర్తి అయిన ఫేజ్ 1, 2, 3 లకు సంబంధించిన రికార్డులను రైతులకు సులభంగా అందుబాటులో ఉంచాలని, అలాగే వాటిని ఆన్లైన్‌లో కూడా పొందుపరచాలని జిల్లా సర్వే అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరగడం ద్వారా రైతులకు భూ హక్కులపై స్పష్టత కలుగుతుందని అన్నారు. ఫేజ్ ఫోర్ రీ సర్వే పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి అర్హుడైన రైతుకు పాస్ పుస్తకం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పంపిణీ కార్యక్రమంపై రైతులకు ముందస్తుగా సమాచారం అందించేలా గ్రామస్థాయి సిబ్బంది కృషి చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణ, ఫీల్డ్ స్థాయి పనితీరుపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చి, సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా సర్వే అధికారి జాషువా, తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజల్, వీఆర్‌ఏలు, గ్రామ సర్వే అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# యుద్ధ విరమణతో మార్కెట్లకు జోష్ భారీ లాభాల్లో ప్రారంభం అయిన దేశీయ సూచీలు

ఇరాన్‌పై రెండు వారాల పాటు దాడులు చేయబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ మార్కెట్లలో ఫుల్ జోష్ తీసుకొచ్చింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు కూడా భారీగా దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో దేశీయ సూచీలు కూడా భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ బలపడింది. సెన్సెక్స్, నిఫ్టీ మూడు శాతానికి పైగా లాభంతో ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాలూ లాభాల్లోనే కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (74,616)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 2500 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ జోరు కొనసాగుతోంది. చాలా రోజుల తర్వాత 77 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2670 పాయింట్ల లాభంతో 77,286 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా లాభాల బాటలోనే సాగుతోంది. ప్రస్తుతం 777 పాయింట్ల నష్టంతో 23,900 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో అశోక్ లేలాండ్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మదర్సన్, ఎల్ అండ్ టీ్గ ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . ఆయిల్ ఇండియా, నాల్కో, ఓఎన్‌జీసీ, కోల్ ఇండియా, సన్ ఫార్మ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1843 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2473 పాయింట్ల లాభంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.55గా ఉంది.

# బేగంపేటలో పైలట్ శిక్షణా విద్యార్థినిపై అత్యాచారం

హైదరాబాద్‌లోని బేగంపేటలో ఒక పైలట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయుడే విద్యార్థినిపై అఘాయిత్యానికి ఒడిగట్టడం విచారకరం. వివరాల్లోకి వెళితే... బేగంపేటలో ఉన్న పైలట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న ఓ యువతిపై అదే సంస్థలో పనిచేస్తున్న నసీముద్దీన్ అనే వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కేరళకు చెందిన నిందితుడు, గతేడాది జనవరిలో శిక్షణ ఇస్తాననే సాకుతో ఆమెపై అత్యాచారం చేశాడు. మొదటిసారి అఘాయిత్యం చేసిన సమయంలో ఆ దృశ్యాలను ఫొటోలు, వీడియోలు తీసిన నిందితుడు, వాటిని సోషల్ మీడియాలో పెడతానని బాధితురాలిని బ్లాక్‌మెయిల్ చేశాడు. ఈ వీడియోలను అడ్డం పెట్టుకుని ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితుడి వేధింపులు భరించలేకపోయిన బాధితురాలు ఎట్టకేలకు బేగంపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ వేధింపుల్లో దమ్మాయిగూడకు చెందిన సల్మాన్ అనే వ్యక్తి కూడా నిందితుడికి సహకరించినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రధాన నిందితుడు నసీముద్దీన్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ కేసులో విచారణ కొనసాగుతోంది.



# పవన్ నాకు ఒక శిఖరంలా కనిపించారు... కర్మయోగిని చూశాను: దర్శకుడు బాబీ

సినిమా రంగంలో రారాజుగా వెలిగినా, నేడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నా.. పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు రాలేదని ప్రముఖ దర్శకుడు బాబీ కితాబునిచ్చారు.

# డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులు ఆలోచనాత్మకంగా ముందుకు సాగాలి








## ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

## రాష్ట్ర వ్యవసాయ, సహకార, మత్స్య మంత్రి కింజరపు అచ్చన్నాయుడు

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8నంది పత్రిక** పెనుమంట్ర మండలం మారుటేరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో బుధవారం నిర్వహించిన "కిసాన్ మేళా" మారుతున్న వాతావరణ పరిస్థితులు సుస్థిర వరి వ్యవసాయం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, ఎపిఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు మాట్లాడుతూ మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన వరి వంగడాలు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సాగు చేసి అధిక దిగుబడులు సాధిస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలను అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల ఆహారపు అలవాట్లు మారుతున్నందున మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగు చేయాలని రైతులకు సూచించారు. ఏ ప్రాంతంలో ఏ పంటలు అనుకూలమో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు గ్రామ స్థాయిలోనే రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవచ్చని తెలిపారు. సేంద్రియ సాగు పద్ధతులను విస్తృతంగా అనుసరించాలని రైతులకు పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ట్రాక్టర్లు, డ్రోన్లు, ఇతర వ్యవసాయ యంత్రాలను సబ్సిడీపై అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాలువల ఆధునీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును రాబోయే పుష్కరాల కంటే ముందుగానే పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ప్రధానమంత్రి సన్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రైతులు భూసార పరీక్షలపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. సేంద్రియ ఉత్పత్తులు సాగు చేయడానికి ఆలోచన చేయాలన్నారు. దేశీయ వినియోగాల్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో నదులు అనుసంధానం ద్వారా సాగునీటి కొరత లేకుండా సాధ్యపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం అభివృద్ధి చేసిన వరి వంగడాలు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందాయని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రబీ పంట కొనుగోలుకు 7.25 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించామని వెల్లడించారు. సభాధ్యక్షులు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ సందర్భంగా కిసాన్ మేళా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఈ కేంద్రం ద్వారా 70 - 75 రకాల నూతన వరి వంగడాలు అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. తణుకు ఎమ్మెల్యే ఆరు మిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా నూతన పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.ఆర్ శారదా జయలక్ష్మి దేవి, హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ధనుంజయరావు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, రిటైర్డ్ సీనియర్ సైంటిస్ట్ ఆలపాటి సత్యనారాయణ, మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ సహాయ సంచాలకులు టి.శ్రీనివాస్, కోనసీమ, ఏలూరు, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చైర్మన్ సామంతపూడి శ్రీరామరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి. పిచ్చయ్య, పెనుమంట్ర తహసిల్దార్ వై.రవికుమార్, మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విభాగ అధికారులు, సిబ్బంది, వ్యవసాయ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...






## వీరవాసరం తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**వీరవాసరంబ్యూరో చీఫ్ : ఏప్రిల్ 8,నంది పత్రిక**

జిల్లాలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాలను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టాదారు పాస్ పుస్తకాలలో జాయింట్ ఎల్పీఎంలు, భూవిస్తీర్ణంలో ఏవైనా వ్యత్యాసాలు ఉన్నట్లయితే అవి పూర్తిగా సరిచేసి మాత్రమే రైతులకు అందించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. బుధవారం వీరవాసరం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, కార్యాలయ నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వే ఫేజ్ 1, 2, 3, 4 అమలు పురోగతి, పట్టాదారు పాస్ పుస్తకాల ముద్రణ మరియు పంపిణీపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, కొత్తగా రీ సర్వే చేపడుతున్న గ్రామాల్లో అత్యంత జాగ్రత్తగా, సాంకేతిక అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, జాయింట్ ఎల్పీఎంలు, భూవిస్తీర్ణంలో తేడాలు, ఇతర రికార్డు లోపాలు ఉన్నట్లయితే వాటిని సరిదిద్దిన తరువాత మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. రైతులకు సరైన భూ హక్కులు అందేలా ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా జరిగితే రైతులకు భూ హక్కులపై స్పష్టత కలుగుతుందని పేర్కొంటూ, ఫేజ్ ఫోర్ పనులను నిర్దిష్ట గడువులోపు పూర్తి ప్రమాణాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే పూర్తి చేసిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన రికార్డులను రైతులకు సులభంగా అందుబాటులో ఉంచడంతో పాటు, వాటిని డిజిటల్ రూపంలో ఆన్లైన్‌లో పొందుపరచాలని జిల్లా సర్వే విభాగాన్ని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో ఖచ్చితత్వం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి అర్హుడైన రైతుకు పాస్ పుస్తకం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పంపిణీ షెడ్యూల్‌పై గ్రామస్థాయిలో ముందస్తు సమాచారాన్ని అందించేందుకు వీఆర్ఏలు, గ్రామ సర్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణ, ఫీల్డ్ స్థాయి అమలు, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యతపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చి, పనితీరును మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రామాంజనేయులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే మల్లిఖార్జున్, గ్రామ సర్వే అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఇరాన్ నుంచి సురక్షితంగా వీడండి

### భారత ప్రజలకు కేంద్రం అడ్వయిజరీ

ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్-అమెరికా (ఎసజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది.

## ఎన్యూమరైటర్లు సూపర్వైజర్ల క్షేత్రస్థాయిలో సమగ్ర అవగాహన అత్యంత కీలకం:

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**ఉండి: బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8,నంది పత్రిక** మండలాలు, మున్సిపాలిటీల్లో పనిచేసే ఎన్యూ మరేటర్లు, సూపర్వైజర్లకు క్షేత్రస్థాయి లో సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు ఉండి మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఎన్యూ మరేటర్లు, సూపర్వైజర్లకు రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. గృహ మరియు జనగణన డేటా సేకరణకు సంబంధించి నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పలు సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, దేశ చరిత్రలో తొలిసారిగా గృహ జనగణన ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించడం ఒక ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. ఈ విధానం ద్వారా ఖచ్చితమైన, విశ్వసనీయమైన డేటా సేకరణ సాధ్యమవుతుందని అన్నారు. శిక్షణలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మాస్టర్ ట్రైనర్లు అందించే మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని, తమ పరిధిలోని సిబ్బందికి క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలియజేయాలని సూచించారు. డేటా సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, సంబంధిత వ్యక్తుల ఫోన్ నంబర్లతో సహా అన్ని వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పట్టాదారు పాస్ పుస్తకాల తయారీ ప్రక్రియను సమీక్షించారు. ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, అన్ని వివరాలు సరిగ్గా నమోదు అయిన తరువాత మాత్రమే రైతులకు పాస్ పుస్తకాలు అందజేయాలని సూచించారు. ఏప్రిల్ నెలాఖరులోపు ఈ ప్రక్రియ పూర్తి చేసి, మే మొదటి వారంలో రైతులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్.ఆర్.పి అగ్రహారం, యండగండి గ్రామాలను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి, కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కె.నాగార్జున, మండల సర్వే అధికారులు, గ్రామ సర్వే అధికారులు, వీఆర్వోలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీలకు మిగిలిన భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలి

**జిల్లాలో వివిధ ప్రోజెక్టుల భూసేకరణ పీసా కమిటీ ఆమోదం తీసుకోవాల**

**జిల్లాలో వివిధ ప్రోజెక్టుల భూసేకరణలపై అధికారులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్**



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఏప్రిల్, 8 :నంది పత్రిక** పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీలకు భూసేకరణను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం సాయంత్రం పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ పునరావాస కార్యక్రమాలు, జాతీయ రహదారుల నిర్మాణానికి, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు, చింతలపూడి ఎత్తిపోతల పథకం, సెల్ ఫోన్ నెట్వర్క్ టవర్ల ఏర్పాటు, తదితర కార్యక్రమాలకు భూ సేకరణ పై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు నిర్మించే కాలనీలకు సంబంధించి భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేసి, కాలనీ నిర్మాణ ఏజెన్సీలకు అప్పగించాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి మిగిలి ఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూసేకరణ చేయవలసిన భూవిస్తీర్ణం వివరాలతో నివేదిక వెంటనే సమర్పించాలని, భూసేకరణ పనులు వెంటనే చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ పనులను కూడా వేగవంతం చేయాలని, దెందులూరు నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు సెరికల్చర్ కు సంబందించిన భూమి సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అదేవిధంగా నూజివీడు నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు నకు భూసేకరణకు భూమిని వెంటనే గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ భాస్కర్, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీవో లు కిషోర్, రమణ, , కలెక్టరేట్ భూసేకరణ విభాగ అధికారి పోతురాజు, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జెడ్ఎం బాబ్జి, జిల్లా భూసేకరణ అధికారులు, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు ,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8నంది పత్రిక** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనాన్ని ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మూల్యాంకన కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వీరవాసరం మండలంలోని ఎం.ఆర్.కె జెడ్పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి మూల్యాంకన ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూల్యాంకనం నిర్వహణ తీరుపై సమగ్రంగా పరిశీలించి, ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడి వారికి కల్పించిన సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మూల్యాంకన కేంద్రంలో గాలి, వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలని, వేడి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చల్లటి పానీయాలు మజ్జిగ, తాగునీరు మొదలైనవి సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు అందించేందుకు సిద్ధం చేసిన మజ్జిగను స్వయంగా పరిశీలించి, రుచి చూశారు. అలాగే స్ట్రాంగ్ రూమ్, మెడికల్ క్యాంప్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అత్యవసర పరిస్థితుల కోసం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూల్యాంకనం చేస్తున్న సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈఓను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వివరాలు అందిస్తూ, మొత్తం 8 సబ్జెక్టులకు సంబంధించిన 1,77,883 జవాబు పత్రాలు వివిధ జిల్లాల నుండి స్వీకరించామని తెలిపారు. వీటి మూల్యాంకనానికి 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 442 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 222 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించామని వెల్లడించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 15 వరకు మూల్యాంకనం కొనసాగుతుందని, మూల్యాంకనం పూర్తైన వెంటనే మార్కులను ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సహాయ క్యాంపు అధికారులు ఎన్.రమేష్, ఎం.సత్య నారాయణ, తహసిల్దార్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..



# మిడుతూరు తహసీల్దార్ కార్యాలయంపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రీ-సర్వే పనులపై కలెక్టర్ సమీక్ష**
**పీజీఆర్ఎస్ ఫిర్యాదుల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు**
**కార్యాలయాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 08(నంది పత్రిక):–** మిడుతూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలు పారదర్శకంగా, వేగవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రీ-సర్వే ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ఫేజ్-3, ఫేజ్-4 కింద ఎన్ని గ్రామాల్లో సర్వే పూర్తయిందో అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రీ-సర్వే పనులు నిర్ణీత కాల వ్యవధిలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పీజీఆర్ఎస్ (పీజీఆర్ ఎస్) ద్వారా అందుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేవని గ్రామ ప్రజలు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్, సంబంధిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని



కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సమస్యలు గుర్తించిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## సప్లయర్ షాప్ ప్రారంభించిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు శకుంతలమ్మ.



**శిరివెళ్ల (నంది పత్రిక) :** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శివ గౌరీ గణేష్ సప్లయర్స్ షాపును నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ సి బూసిరెడ్డి తదితర ప్రముఖులు బుధవారం ప్రారంభించారు. చాకలి గురువయ్య, వై మధు సంయుక్తంగా గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా సప్లయర్ షాపు పెట్టడం వల్ల సామానులు అందుబాటులో ఉంటాయని శకుంతలమ్మ తెలియజేశారు. గ్రామంలోని ప్రజలు శుభ కార్యక్రమాలు ఉత్సవాలు పండుగల సమయంలో యాల్లూరు శిరివెళ్ల ప్రాంతాలకు వెళ్లి సప్లయర్ సామానులు తెచ్చుకునేవారని నేడు కోటపాడు గ్రామంలోనే అందుబాటులో ఉన్నాయని సప్లయర్ షాపు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన అనంతరం కల్లూరి శకుంతలమ్మ పేర్కొన్నారు.

# జాగ్రత్తగా ఉండండీ

**- తహసిల్దార్ ఉమారాణి**

**కొత్తపల్లి – నంది పత్రిక** వేసవి కాలం ప్రారంభమైనందున ఎండలు అధికంగా ఉన్నాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ ఉమారాణి తెలిపారు. బుధవారం మండలంలోని దుద్యాల గ్రామంలో అవగాహన కోసం దండోరా వేయించారు. ఎండల తీవ్రత అధికమవుతున్నందున ఉపాధి కూలీలుగాని, ఇతర పనులకు వెళ్లే రైతుకూలీలు గాని, వివిధ పనులపై వెళ్లే ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు ఉదయం 11 గంటల లోపు పనులు ముగించుకోవాలన్నారు. అదేవిధంగా అప్పటి నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎవ్వరు కూడా బయటికి రాకూడదన్నారు. అధిక ఎండలకు వడదెబ్బసోకే ప్రమాదంతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్త అవకాశం ఉందని చెప్పారు. కాబట్టీ ఎవ్వరు కూడా బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

# 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**నంద్యాలలో 1.86 లక్షల సమాధాన పత్రాల మూల్యాంకనం**
**భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ కీలక సూచనలు**
**మార్కుల కేటాయింపులో అత్యంత జాగ్రత్త అవసరం: కలెక్టర్ ఆదేశాలు**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 08(నంది పత్రిక):–** నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలోని ఎస్‌డీఆర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్ కేంద్రంలో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుండి మొత్తం 1,86,489 మంది విద్యార్థుల సమాధాన పత్రాలు నంద్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డీఈఓ జనార్దన్ రెడ్డి కలెక్టర్‌కు నివేదించారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ కొనసాగనుందన్నారు. ఈ వాల్యుయేషన్ కార్యక్రమంలో 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 440 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 220 మంది స్పెషల్ అసిస్టెంట్లు పాల్గొంటూ, మొత్తం 14 గదుల్లో సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతోందని డీఈఓ వివరించారు. సమాధాన పత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మాత్రమే కాకుండా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల వద్ద కూడా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కేంద్రాల్లో త్రాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అన్న విషయాలను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమాధాన పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, కొట్టివేతలు లేకుండా అత్యంత జాగ్రత్తగా మార్కులు కేటాయించాలని ఎగ్జామినర్లకు కలెక్టర్ స్పష్టం చేశారు.

## బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 'ఏ' గ్రేడ్




**బనగానపల్లె ఏప్రిల్ 8నందిపత్రిక**బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 'ఏ' గ్రేడ్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. లలిత తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కమిషనర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ మార్గదర్శకాలను అనుసరించి కళాశాలకు 'ఏ' గ్రేడ్‌ను ప్రదానం చేసినట్లు తెలిపారు. బుధవారం డిగ్రీ కళాశాలలో అకడమిక్ అధికారులుగా ఆత్మకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి శ్రీ గిష్ణు నాగ విజయ్, పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డా. హనుమంత రెడ్డి పాల్గొన్నారు. వారు కళాశాలలోని డిజిటల్ తరగతి గదులు, సెమినార్ హాల్, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కళాశాలకు ఏ గ్రేడ్ ను కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చదువు లేకపోతే మూఢత్వమేధైర్య సాహసమే గొప్పది:

**చిర్ర యాకాంతం గౌడ్**




**కేసముద్రం, ఏప్రిల్ 08(నంది పత్రిక)**:కేసముద్రం మండలం కొత్తూరు గ్రామంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా సామాజిక, విద్యావేత్త చిర్ర యాకాంతం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ చదువు లేకపోవడం వల్ల వ్యక్తి మూఢత్వానికి లోనవుతాడని, ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాల్లో మంత్రాలు, మూఢనమ్మకాల ప్రభావం ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. అనుమానం పెను భూతంలా మారుతుందని, మూఢ నమ్మకాలను నమ్మకుండా శాస్త్రాన్ని మాత్రమే నమ్మాలని పిలుపునిచ్చారు. మూఢ నమ్మకాల వల్ల సమాజం అభివృద్ధికి దూరమవుతుందని, ధైర్యమే మనిషికి గొప్ప ఆస్తి అని గ్రామ సర్పంచ్ సారంపల్లి దేవేంద్ర మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా. జి. రమేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలోని వీధులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, నాయకులు ఉదయ్, వైస్ ప్రిన్సిపల్ మైసయ్య, ప్రవీణ్, యాదగిరి, రవి, రాజు, మున్ని, రమాదేవి, మంజుల, సలీం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్కను వినియోగించి సేంద్రియ ఎరువుల తయారీని విస్తృత పరచాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8నంది పత్రిక** డ్రెయిన్లు, కాలువల్లో వేగంగా విస్తరిస్తూ నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్న గుర్రపు డెక్క (వాటర్ హైసింత్) ను సమర్థవంతంగా తొలగించి, దాన్ని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించే విధానాన్ని జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చూస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం గూగుల్ మీట్ ద్వారా ఇరిగేషన్, డ్వామా, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఏపీఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డ్రెయిన్లు, కాలువలలో గుర్రపు డెక్క అధికంగా పెరిగి నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం వల్ల పంట పొలాలకు సమయానికి నీరు చేరకుండా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. గుర్రపు డెక్కను ప్రణాళికాబద్ధంగా తొలగించి, నీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గుర్రపు డెక్కతో సేంద్రియ ఎరువుల తయారీని ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ విధానంలో తయారయ్యే ఎరువు సాధారణ వర్మి కంపోస్ట్ కంటే రెండింతలు అధికంగా పోషక విలువలు లభించడమే కాకుండా, పంటలకు అవసరమైన పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయని వివరించారు. ఉపాధి హామీ కార్మికుల ద్వారా వాగులు, కాలువల నుంచి గుర్రపు డెక్కను తొలగించి గట్టుపై వేయాలని, అనంతరం మహిళా సంఘాల సహకారంతో వాటిని సేకరించి వినియోగంలోకి తేవాలని సూచించారు. తొలగించిన డెక్కను మండల అభివృద్ధి అధికారుల పర్యవేక్షణలో సంపద సృష్టి కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువ గట్ల వద్ద తగిన స్థలాలను గుర్తించి, అక్కడే సేంద్రియ ఎరువుల తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) మహిళలను చాప్ కట్టర్లతో డెక్కను చిన్న ముక్కలుగా కట్ చేసే విధంగా శిక్షణ ఇచ్చి, తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే, సేంద్రియ ఎరువుల తయారీకి అవసరమైన పేడను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్, డ్వామా పీడీ డాక్టర్ కె.సి.హెచ్. అప్పారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తమిళనాడు, పుదుచ్చేరి ఎన్నికల సందర్భంగా వేతనంతో కూడిన సెలవు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8నంది పత్రిక** తమిళనాడు రాష్ట్ర శాసనసభ మరియు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంత శాసనసభలకు జరుగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా, ఆ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న వారికి వేతనంతో కూడిన సెలవు కల్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతానికి 09-04-2026 (గురువారం), తమిళనాడు రాష్ట్రానికి 23-04-2026 (గురువారం) పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు సంస్థల చట్టం,1988లోని సెక్షన్ 31(2) మరియు ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 135బి(1) ప్రకారం సంబంధిత ఉత్తర్వులు జారీ చేయబడినట్లు తెలిపారు. ఈ మేరకు పుదుచ్చేరి మరియు తమిళనాడు రాష్ట్రాలకు చెందిన ఓటర్లు అయిఉండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, తిరుపతి మరియు చిత్తూరు జిల్లాలలోని వివిధ దుకాణాలు, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు మరియు ఇతర సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు ఆయా పోలింగ్ తేదీలలో వేతనంతో కూడిన సెలవు కల్పించాల్సిందిగా ఆదేశించారు. షిఫ్ట్ విధానంలో, రోజువారీ వేతనంపై లేదా సాధారణ కార్మికులుగా పనిచేస్తున్న వారిని కూడా ఈ సెలవు వర్తింపజేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఉద్యోగి తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని సంయుక్త కార్మిక కమిషనర్లు, ఉప కార్మిక కమిషనర్లు, సహాయ కార్మిక కమిషనర్లు మరియు కార్మిక శాఖ అధికారులు తమ పరిధిలోని సంస్థల్లో ఈ ఉత్తర్వులు ఖచ్చితంగా అమలు కావడానికి పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవడం అత్యంత ముఖ్యమని, అందుకు అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**- సచివాలయాలడిప్యూటీ ఎంపీ.డీ.ఓ. కె.పిఆర్.శర్మ**



**కొత్తపల్లి – నంది పత్రిక:** మండలంలోని గోకవరం స్వర్ణగ్రామాన్ని సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో కె . పిఆర్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం సిబ్బంది హాజరు రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్ , సెలవు దినాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సకాలములో విధులకు హాజరు కావాలని, బయో మెట్రిక్ ప్రతి రోజు ఉదయము మరియు సాయంత్రము వేసుకోవలెనని, కార్యాలయ పని మీద వెళ్ళవలసి వచ్చినపుడు, మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయవలన్నారు అలాగే సర్వే లను సకాలంలో పూర్తి చేయలని సూచించారు . ఉన్నతాధికారులు తనిఖీ నిమిత్తము సచివాలయాలను సందర్శించినప్పుడు వారు అడిగిన రికార్డులను చూపవలెనని అన్నారు సిబ్బంది హాజరు 100 శాతము ఉండవలెనని అన్నారు. సకాలంలో హాజరు కాని సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు వుంటయని హెచ్చరించారు. అలాగే పెండింగ్ లో ఉన్న సర్వే లను త్వరగా పూర్తి చేయవలెనని ఆదేశించారు.

## వాట్సప్ గవర్నేన్స్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**- తహసిల్దార్ ఉమారాణి**



**కొత్తపల్లి – నంది పత్రిక:** మండల ప్రజలు వాట్సప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో వాట్సప్ గవర్నేన్స్ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాట్సప్ గవర్నేన్స్ ద్వారా నీటి పన్ను, కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం, వ్యవసాయ ఆదాయ ధృవీకరణ పత్రం, ఆదాయా ధృవీకరణ పత్రం తోపాటు ఇతర అన్ని సేవలు ఇందులో ఉంటాయన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అరుణ, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ పెద్దన్న. వీఆర్వోలు ఉన్నారు.

## ఆంజనేయ మాలధారులకు అన్నదానం.

**కేసముద్రం, ఏప్రిల్ 08(నంది పత్రిక)**:కేసముద్రంలో ఆంజనేయ మాల ధరించిన స్వాములకు విలేజ్ కేసముద్రంనకు చెందిన కందునూరి రామ కిషోర్ – ప్రియాంక దంపతుల కుమారుడు కందునూరి మనన్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం కేసముద్రం విలేజ్ లోని ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి మాలధారులు సదానందం, ఉప్పునూతుల రమేష్, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, కముటం రామారావు, అశోక్, గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహానంది క్షేత్రం టోల్గేట్ నిర్వాహకులు

# అక్రమ వసూళ్లు..?



**నంద్యాల ప్రతినిధి,ఏప్రిల్ 08, (నంది పత్రిక):–** మహానంది పుణ్యక్షేత్రం టోల్గేట్ నిర్వహణదారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు బుధవారం బయటపడింది.ఎంతో దూరం నుండి శ్రీ మహానందీశ్వర కామేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు పలు రాష్ట్రాలలో నుండి పెద్ద ఎత్తున భక్తులు మహానంది క్షేత్రానికి వస్తుంటారు. అదే అదునుగా క్షేత్రంలోని టోల్గేట్ టెండర్ దారులు వాహనాల నుండి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తుఫాన్ వాహనానికి 80 రూపాయలు తీసుకోవాల్సిన టెండర్ దారులు 20 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ మొత్తం 100 రూపాయలు తీసుకుంటున్నట్లు వాహనాలు టెండర్ దారులపై మండిపడుతున్నారు.టోల్గేట్ ఆవరణలో బోర్డులో కూడా 80 రూపాయలే రాసి ఉన్నదని, ఇక్కడ మాత్రం 20 రూపాయలు అధికంగా వసూలు చేయడం ఏమిటని భక్తుల ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా అధికారులు స్పందించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న టోల్గేట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.




**అక్రమ వసూళ్లకు పాల్పడితే టెండర్ లైసెన్స్ ను రద్దు చేస్తాం...ఏఈఓ ఎర్రమల మధు..**

టోల్గేట్ అక్రమ వసూళ్లపై ఆలయ ఏఈఓ ను చరవాణి ద్వారా వివరణ కోరగా టోల్గేట్ చార్జెస్ గతంలో ఎలా ఉన్నాయో అలానే ఉన్నాయన్నారు.పెంచడం లాంటివి ఏమి చేయలేదని,ప్రస్తుతం అధిక వసులుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కుప్పంలో ప్రైవేటు విద్యాసంస్థలు

# ఇష్టారాజ్యం

## పట్టించుకోని మండల విద్యాశాఖ అధికారులు

**కుప్పం, ( నంది పత్రిక ) ఏప్రిల్ 8** కుప్పం మండలంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఒంటిపూట బడులను నిర్వహించాలని ఆదేశాలు కూడా జారీ చేసింది. అయినా కూడా అదేమీ పట్టించుకోకుండా కుప్పంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సాయంత్రం నాలుగు గంటల వరకు తరగతి నిర్వహిస్తుంది. 9వ తరగతి పూర్తి చేసుకుని పదవ తరగతికి వెళ్లే విద్యార్థులకు రెండు పూట బడులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు పట్టించుకోకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇష్ట రాజ్యంగా వ్యవహరించడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు స్పందించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రైవేటు పాఠశాలను తనిఖీ చేయకుండా మండల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నేటి పొద్దుపే రేపటి భవిష్యత్తు.. బ్రహ్మానంద చారి



**బనగానపల్లె ఏప్రిల్ 8నందిపత్రిక** బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలోని సచివాలయం నందు జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలోనేటి పొదుపు రేపటి భవిష్యత్తు బాట కరపత్రం విడుదల పొదుపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి బ్రహ్మానంద చారి మాట్లాడుతూ నేటి పొదుపే రేపటి భవిష్యత్తు బాటని డబ్బులు పొదుపు చేస్తే ఆర్థిక మరియు ఆరోగ్య అవసరాలు అత్యవసర పరిస్థితుల్లో డబ్బు ఉపయోగపడుతుందని అలాగే దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే గ్యాస్ విద్యుత్తు పెట్రోలు మంచినీరు ఇంధన వనరులు పొదుపు చేసి దేశాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు బనగానపల్లె వెలుగు ఏపీఎం ఎం ఉస్మాన్ హాజరత్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగా మహిళలకు ప్రత్యేక లోన్స్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి మేము కృషి చేస్తున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బనగానపల్లె ఏపిఎం ఎం ఉస్మాన్ హాజరత్ వెలుగు సిసి రామ సుంకడు నరసయ్య కవితా సుమతి మహేశ్వరి పొదుపు లక్ష్మి మహిళలు పాల్గొన్నారు అనంతరం వారికి కరపత్రాలు పంపిణీ చేశారు

# మంచి చేసేవారికి ఎనలేని గౌరవం

## – వైద్యునికి ఘనంగా వీడ్కోలు

**ఆళ్లగడ్డ(చాగలమర్రి :) ప్రతినిధిఏప్రిల్ 8 నంది పత్రిక :** మంచి చేసే వారికి సమాజంలో ఎనలేని గౌరవం,గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ,ఆసుపత్రి అభివృద్ధి మండలి చైర్మన్ వీరభద్రుడు పేర్కొన్నారు. స్థానిక పిహెచ్‌సిలో వైద్యులుగా సేవలందిస్తున్న ఇమ్రాన్ ఉన్నత చదువులకై వెళుతున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సభ బుధవారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మొదటి ప్రయత్నంలోనే పల్మనరి మెడిసిన్ (ఉపిరితిత్తుల)విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) సాధించడం హర్షనీయమన్నారు. ఆయన అంకితభావంతో, ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు.వైద్యం కోసం వచ్చే రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారికి నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని నింపి,ఆయన చూపిన శ్రద్ధ అందరికీ ఆదర్శప్రాయం అని పలువురు కొనియాడారు. అనంతరం డాక్టర్ ఇమ్రాన్‌ను ఎంపీపీ, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు సుల్తానా,మాజీ సర్పంచ్ గోవిందయ్య,మాజీ ఎంపీటీసీ ఇజాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,సిహెచ్‌ఓలు, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## మీడియా కార్యాలయాలపై దాడి అప్రజాస్వామ్యం: జిల్లా బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ : సల్ల నాగరాజ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి(చాగలమర్రి) ఏప్రిల్ 8 నంది పత్రిక** పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఏవైనా ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేదానికి ప్రభుత్వాల పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోయేదానికి కానీ వాటి తప్పులను ప్రజలకు చూపించడానికి పనిచేస్తుంటే అలాంటి పత్రిక మీడియా సంస్థలపై కొంతమంది వైసిపి నాయకులు కార్యకర్తలు దాడి చేయడం అమానుషం అప్రజా స్వామీకం అని నంద్యాల జిల్లా బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ చల్ల నాగరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని చట్టసభల్లో ఆమోదం ముద్ర పొంది గజిత్తుతో రాజముద్ర తో ఆమోదం తెలిపిన సందర్భంలో ఈ విషయాన్ని జీర్ణించుకోలేక వారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని గత వైసీపీ ప్రభుత్వంలో లాగానే అరాచకాలు చేయాలని పత్రికలను అధికారులను ప్రజలను బెదిరించుకోవాలి అనే ఆలోచనలో ఉన్నట్లున్నారు.ఇప్పుడు ఉన్నది తెలుగుదేశం ప్రభుత్వం నీలాంటి ఆలోచనలు ఆచరణకు కానివి చంద్రబాబు నాయకత్వంలో ఇలాంటి అరాచకాలను అణగదొక్కేలా చర్యలు తీసుకుంటారని ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి..

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 8 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని ఉపకారాగారాన్ని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జైలులోని ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదిని పెట్టుకునే స్తోమత లేని పేదలు కోరితే ఉచిత న్యాయ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్, జైలు సూపర్డెంట్ యోగేష్ కుమార్, అడ్వకేట్ బాబా ఫక్రుద్దీన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్, సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం : ఎంపీడీవో నూర్జహాన్ బేగం




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 8 నంది పత్రిక** మండలంలోని 17 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారన్నారు. మండలంలోని అహోబిలం, బాచేపల్లి, కోట కందుకూరు గ్రామాలకు ఎంపీడీవో నూర్జహాన్, మిట్టపల్లి, యాదవాడ, చింతకొమ్మదిన్నె గ్రామాలకు తాహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎస్. లింగందిన్నె, ఆర్.కృష్ణాపురం గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి లను నియమించారన్నారు. అలాగే నల్లగట్ల, గూబగుండం, మర్రిపల్లె బత్తలూరు , జంబుల దిన్నె, పాత కందుకూరు గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో సరళమ్మ, గోపాలపురం , ఓబులంపల్లి, పేరాయిపల్లె గ్రామపంచాయతీలకు పశువైద్యాధికారి మహేంద్రను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో సరళమ్మ ఉన్నారు.

## ఉపాధి మహిళా కూలీ ఆకస్మిక మృతి



**ఆళ్లగడ్డ(చాగలమర్రి )ప్రతినిధి : ఏప్రిల్ 8 నంది పత్రిక** మండలం లోని మూడురాళ్ళపల్లె గ్రామంకు చెందిన ఓబులమ్మ(65) ఉపాధి పనులకు వెళ్తూ జీవనం సాగించేది. బుధవారం ఉపాధి పనులకు వెళ్ళి పని ముగించుకొని మోటర్ సైకిళ్‌లో ఇంటికి వస్తుండగా ఒక్కసారిగా క్రింద పడింది. వెంటనే స్థానికులు 108 సహాయంతో వాహనంలో చాగలమర్రి లోని కేరళ ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.

## వివాహ శుభకార్యంలో చల్లా శ్రీలక్ష్మి



**బనగానపల్లె ఏప్రిల్ 8నందిపత్రిక** కర్నూలు పట్టణానికి చెందినా, ఉమ్మడి కృష్ణవేణి – ఉమ్మడి హుస్సేన్ రెడ్డి కుమారుడి వివాహము బుధవారం పట్టణంలోని గుత్తి రోడ్డులో గల జి.ఆ ర్.సి కన్వెన్షన్ హాల్, నందు జరిగింది.వారి పిలుపు మేరకు ఈ వివాహానికి స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి సతీమణి చల్లా శ్రీలక్ష్మి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు.



# దామరకొండ వారి పెళ్లిసందడిలో పాల్గొన్న నాయకులు.



**కేసముద్రం, ఏప్రిల్ 08(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ మండల నాయకులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామరకొండ ప్రవీణ్ కుమార్–పుష్ప దంపతుల కూతురు మేఘన వివాహం రాహుల్ దేవ్ తో మున్సిపాలిటీ పరిధిలోని ఎంకే కన్వెన్షన్ హాల్ లో వేద పండితుల సమక్షంలో నిర్వహించిన వివాహ వేడుకలలో ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మండల నాయకులు ఆశీర్వదించారు.



# కల్వల మాజీ సర్పంచ్ ను పరామర్శించిన మాజీ ఎంపీ కవిత.





**కేసముద్రం, ఏప్రిల్ 08(నంది పత్రిక):** అనారోగ్యంతో బాధపడుతున్న కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చింతనూరి వెంకన్నను బుధవారం భారాస జిల్లా అధ్యక్షులు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆమెతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ పర్కాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా, కల్వల గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కుదురుపాక ఉపేందర్, వార్డు సభ్యులు మూరగుండ్ల విజయ గాలయ్య, పులిగిల్ల కరుణ ప్రశాంత్, నాయకులు వేముల విష్ణు, సంఘ రవీందర్, ఏదునూరి శ్రీనివాస్, వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హడ్ హాక్ తహసీల్దార్ లుగా 10 మందికి పదోన్నతులు

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్08(నంది పత్రిక):–** నంద్యాల జిల్లాలో పది మంది డిప్యూటీ తహసీల్దార్లకు పదోన్నతులు లభించాయి. ఉమ్మడి కర్నూలు జిల్లా లో గత కొంత కాలంగా ఎదురు చూస్తున్న 18 వ ప్యానల్ కింద ఉన్న డిప్యూటీ తహసీల్దార్లు 19 మందికి ఎట్టకేలకు ప్రభుత్వం ఆదేశాలతో హడ్ హాక్ తహసీల్దార్ లుగా పదోన్నతులు కల్పిస్తూ కర్నూలు కలెక్టర్ సిరి ఉత్తర్వులు ఇవ్వగా అందులో 10 మందిని నంద్యాల జిల్లాకు కేటాయించారు. అందులో నంద్యాల జిల్లాలో 10 మందికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా జిల్లాలోని ఆయా మండలాలకు కేటాయిస్తూ బుధవారం ఉత్తర్వులు ఇచ్చారు.అందులో ఆళ్లగడ్డ లో పనిచేస్తున్న రాజీవ్ రెడ్డికి బనగానపల్లె తహసీల్దార్ గాను,సి ఎస్ డి టి బనగానపల్లె లో పని చేస్తూ నాగేశ్వర్ రెడ్డికి ఔక్ తహసీల్దార్ గాను,వెలుగోడు డిప్యూటీ తహసీల్దార్ పి.చంద్రశేఖర్ సంజామల తహసీల్దార్ గాను,గోస్పాడు డిప్యూటీ తహసీల్దార్ హరిత ను తహసీల్దార్ క్యాడర్ లో డి .సెక్షన్ సూపరింటెండెంట్ గాను అలాగే సి ఎస్ డి టి గా ఉన్న అనితనితకు తహసీల్దార్ గా పదోన్నతి కల్పిస్తూ సి. సెక్షన్ సూపరింటెండెంట్ గాను, డి ఎస్ ఓ ఆఫీస్ డిప్యూటీ తహసీల్దార్ గా పని చేస్తున్న పక్కిర్ అహ్మద్ ను డి ఏ ఓ ఆర్ డి ఓ ఆఫీస్ ఆత్మకూరు కు ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్ గా కలెక్టరేట్ లో పని చేస్తున్న గురునాథ్ ను,బి. సెక్షన్ సూపరింటెండెంట్ గాను శివశంకర్ రెడ్డి ని పాణ్యం తహసీల్దార్ గాను, శ్రీవాణి నంద్యాల రూరల్ తహసీల్దార్ గాను మహానంది మండలంలో డిప్యూటీ తహసీల్దార్ గా ఉన్న రమాదేవికీ పదోన్నతి కల్పిస్తూ అదే మండలం తహసీల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే బనగానపల్లె డిప్యూటీ తహసీల్దార్ నారాయణ రెడ్డిని ఔక్ డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి లను కర్నూలు జిల్లాకు కేటాయించారు.

### 'మావిగన్' నచ్చకపోతే 'అయోధ్య' అని పేరు పెట్టుకోండి: పేర్ని నాని

ఆంధ్రప్రదేశ్ రాజధాని వ్యవహారం, ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కృష్ణా జిల్లా ముస్తాబాద్‌లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అటు రాజధాని అంశంపై, ఇటు మీడియా సంస్థల తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో వైద్య పరికరాలు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్య పరికరాలు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అంశాలపై కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రి లో మౌలిక వసతుల ఏర్పాటు గురించి సూపరింటెండెంట్ తో చర్చించారు.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయడానికి అదనంగా 40 వెంటిలేటర్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా సేవలు అందించేందుకు 2 మొబైల్ ఎక్స్‌రే (శ-త్థుఎ) యూనిట్లు, మహాప్రస్థానం వాహనాలు మరో 5 వాహనాలు అదనంగాసమకూర్చేందుకు చర్యకు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకుని వీచీా మరియు ఖీచీా పోస్టుల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఖాణ బ్లాక్‌కు సంబంధించిన నిధుల విడుదల కోసం సంబంధిత అధికారులతో ఫాలో-అప్ చేయాలని కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన పెంచేందుకు ప్రిన్సిపల్ మరియు సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో 175 మంది ్రా+ మరియు 150 మంది ఖ+ విద్యార్థులతో తనిఖీలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో ప్రస్తుతం బోర్లపై ఆధారపడకుండా మున్సిపల్ నీటి కనెక్షన్ ఏర్పాటు చేయాలని మున్సిపాలిటీతో సమన్వయం చేసుకోవాలన్నారు. అత్యవసర వైద్య సేవల కోసం అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (ూూూ) అంబులెన్స్ అవసరమని జీజీహెచ్ సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికీ తీసుకొని రాగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వీజు బ్లాక్ నుండి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ూా) కనెక్షన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్లడ్ బ్యాంక్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ జీజీహెచ్ సూపరింటెండెంట్ నుఆదేశించారు. క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తున్న రెగ్యులర్ ఉద్యోగులపై ఫైళ్లు సిద్ధం చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలు, ఆదోని, ఏరియా హాస్పిటల్, సిహెచ్సి లలో ఎన్టీఆర్ వైద్య సేవల కింద కేసులను పెంచాలని కలెక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. ఖీ=ూ అటెండెన్స్‌ను మెడికల్ ఆఫీసర్లు మరియు సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలన్నారు. 108 సేవలు పట్టణ ప్రాంతాల్లో ప్రతిస్పందన సమయం 10 నిమిషాల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల లోపు ఉండాలని కలెక్టర్ 108 కో ఆర్డినేటర్ ను ఆదేశించారు. 108 వాహనాలు ఎక్కడ కూడా ఆలస్యంగా రాకూడదన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలలో భాగంగా వారి నుండి



తీసుకుంటున్న సానుకూల స్పందనలో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ ల ఏర్పాటులో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు. ప్రతి సాక్షం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ వాటిక (న్యూట్రీ గార్డెన్), వర్షపు నీటి నిల్వ నిర్మాణం ఆర్ఓ ప్లాంట్, ఎల్.ఈ.డి టీవీ, ఆట సామగ్రి ఉండాలన్నారు. రెండవ దశలో ఎన్ని కేంద్రాలను సాక్షం అంగన్‌వాడీ కేంద్రాలుగా ప్రతిపాదిస్తున్నారని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ని అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిం టెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విజయ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఏఓ సింధు సుబ్రమణ్యం, డిఎమ్హెచ్ఓ డా.కామేశ్వర రావు, ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఉమ, ఎన్టీ ఆర్ ఆరోగ్య సేవ కో ఆర్డినేటర్ డా.భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

# వెంకటాపూర్ అసైన్డ్ భూమిని పేదలకు పంచాలి.




జిల్లాఅయినవోలు మండలం వెంకటాపూర్ గ్రామం లో అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వెంకటాపూర్ గ్రామ రైతులు, పేదలు ధర్నా నిర్వహించారు . ఈ ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు బుధవారం హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చట్టవిరుద్ధంగా అసైన్డ్ భూములను కొందరు స్వాధీనం చేసుకున్నారని అన్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో పేదల అసైన్డ్ భూములను భూకబ్జాదారులు ఆక్రమించుకున్నారని, వాటిని అధికారులు రద్దు చేసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.వెంకటాపూర్ అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను నుండి భూమిని స్వాధీన చేసుకోవాలని అన్నారు. అట్టి అసైన్డ్ భూమిని తిరిగి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూమిని ఆక్రమించుకున్న భూ కబ్జా దారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. వెంకటాపూర్ లో అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న అసైన్డ్ భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించని ఎడల సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి పేదలకు పంపిణీ చేస్తామని అన్నారు.భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టాలు ఉపయోగించి కేసులు నమోదు చేయాలని,భూకబ్జాదారుల కొమ్ము కాస్తూ వారికి సహకరించిన రెవెన్యూ అధికారుల సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, జిల్లా నాయకులు ఏదునూరి వెంకట్రాజం, కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, కర్రె లక్ష్మణ్, అలువాల రాజు, పద్మ, మాలోతు శంకర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# జయ విజయలకి ఎవరి వల్ల శాపం వచ్చింది...?

హిందూ పురాణాల ప్రకారం జయ-విజయులు వైకుంఠంలో శ్రీమహావిష్ణువు యొక్క ద్వారపాలకులు వీరు ఎప్పుడూ విష్ణుమూర్తి సేవలో ఉంటూ, వైకుంఠ ద్వారం వద్ద కాపలా కాస్తుంటారు.

**శాపం - కారణం** ఒకసారి బ్రహ్మ మానస పుత్రులైన సనకసనందనాది మునులు (నలుగురు కుమారులు) విష్ణుమూర్తిని దర్శించుకోవడానికి వైకుంఠానికి వస్తారు. వారు చిన్నపిల్లల రూపంలో ఉన్నప్పటికీ గొప్ప జ్ఞానులు. అయితే, జయవిజయులు వారిని గుర్తుపట్టక, విష్ణుమూర్తి విశ్రమిస్తున్నారని చెబుతూ లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటారు. దీనితో కోపించిన మునులు, “భగవంతుడి భక్తులకు, ఇతర జీవులకు మధ్య భేదం చూపిస్తున్న మీరు వైకుంఠంలో ఉండటానికి అనర్హులు, భూలోకంలో అసురులుగా (రాక్షసులుగా) జన్మించండి“ అని శపిస్తారు.

**మూడు జన్మల రహస్యం**జయవిజయులు తమ తప్పు తెలుసుకుని క్షమించమని వేడుకోగా, విష్ణుమూర్తి వచ్చి వారికి రెండు మార్గాలు ఇస్తాడు.ఏడు జన్మల పాటు విష్ణు భక్తులుగా పుట్టి తిరిగి రావడం.మూడు జన్మల పాటు విష్ణువుకు శత్రువులుగా పుట్టి, ఆయన చేతిలోనే మరణించి త్వరగా వైకుంఠానికి చేరుకోవడం. వారు భగవంతుడికి దూరంగా ఎక్కువ కాలం ఉండలేక, శత్రువులుగా మూడు జన్మలు ఎత్తడానికి మొగ్గు చూపుతారు. ఆ మూడు జన్మలు ఇవే: జయ విజయుల మూడు జన్మలు - విష్ణువు అవతారాలు: సత్య యుగం: హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు (వరాహ, నరసింహ అవతారాలు చంపాయి).త్రేతా యుగం: రావణుడు, కుంభకర్ణుడు (శ్రీరాముడు చంపాడు).ద్వాపర యుగం: శిశు పాలుడు, దంతవక్రుడు (శ్రీకృష్ణుడు చంపాడు).

**ముఖ్య వివరాలు:**వీరు నిరంతరం విష్ణువును సేవించే పరమ భక్తులు.బ్రహ్మ మానస పుత్రులైన సనకాది మునులను వైకుంఠ ద్వారం వద్ద ఆపినందుకు వారు శాపానికి గురయ్యారు. శాపం వల్ల విష్ణువుకు దూరంగా ఉండలేక, శత్రువులుగా జన్మించి త్వరగా మోక్షం పొందాలని వారు కోరుకున్నారు.

# నవగ్రహ దేవాలయానికి ఎందుకు వెళ్ళాలి...?

నవగ్రహ దేవాలయానికి వెళ్ళడం వలన జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడానికి, గ్రహాల ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి, మంచి ఆరోగ్యాన్ని, సంపదను, శ్రేయస్సును పొందడానికి, అలాగే మానసిక ప్రశాంతతను పొందడానికి నమ్ముతారు.

**నవగ్రహ దేవాలయాలకు వెళ్ళడానికి గల కొన్ని ముఖ్య కారణాలు:**

గ్రహాల అనుగ్రహం: నవగ్రహాలు (సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని, రాహువు, కేతువు) మానవ జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని నమ్ముతారు. ఈ గ్రహాల అనుగ్రహం పొందడానికి, వారి చెడు ప్రభావాలను తగ్గించడానికి నవగ్రహ ఆలయాలను సందర్శిస్తారు.

**సమస్యల నివారణ:** నవగ్రహాల పూజలు చేయడం వలన ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, అనేక సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చని నమ్ముతారు.

**ఆధ్యాత్మిక ప్రయోజనాలు:** నవగ్రహ ఆలయాలను సందర్శించడం వలన ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుంది, మానసిక ఒత్తిడి తగ్గుతుంది.

**మంచి ఫలితాలు:** నవగ్రహాల పూజలు చేయడం వలన మంచి ఆరోగ్యం, సంపద, శ్రేయస్సు, అదృష్టం కలుగుతాయని నమ్ముతారు. నవగ్రహాలకు సంబంధించిన కొన్ని సాధారణ నమ్మకాలు:

సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని, రాహువు, కేతువు అనే తొమ్మిది గ్రహాలు నవగ్రహాలు. ప్రతి గ్రహానికి ఒక ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది మరియు అది వ్యక్తి యొక్క జీవితంలో వివిధ అంశాలను ప్రభావితం చేస్తుంది. నవగ్రహాలను పూజించడం ద్వారా, వారి అనుగ్రహాన్ని పొందవచ్చు మరియు వారి ప్రతికూల ప్రభావాలను నివారించవచ్చు.

# మాట తప్పి, మడమ తిప్పి...



ఏ మనిషికయినా స్థిరమైన అభిప్రాయం, నిబద్ధతతో కూడిన జీవనం ఎంతో ముఖ్యం. ప్రజా జీవితంలో ఉండే వ్యక్తులకు మరింత అవసరం. ఎందుకంటే, రాజకీయాల్లోని వ్యక్తులు కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేస్తారు. నిజమైన నాయకులు ఒక మాట మాట్లాడే ముందు సమాజానికి, తమను నమ్ముకున్న ప్రజలకు జరిగే లాభనష్టాలను బేరీజు వేసుకుంటారు. సొంత ఎజెండా కంటే ప్రజల అభిమతానికే ప్రాధాన్యమిస్తుంటారు. కానీ వైసీపీ అధ్యక్షుడు జగన్ తీరు ఇందుకు పూర్తి భిన్నం!అవసరాలకు అనుగుణంగా జగన్ మాట్లాడే మాటలకు, చేసే చేతలకు విశ్వసనీయత లేకుండా పోయింది. గతంలో తాను మాట్లాడిన మాటలు ప్రజలు మరిచిపోయి ఉంటారనే భ్రమలో ఒకే విషయంపై ఒక్కో సమయంలో ఒక్కో నిర్ణయం ప్రకటిస్తూ చంచల స్వభావాన్ని బయటపెడుతున్నారు. జగన్ నైజాన్ని చూసి రాష్ట్ర ప్రజలే కాదు, సొంత పార్టీ నాయకులు కూడా తలలు పట్టుకుంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత నవ్యాంధ్ర ప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉండాలని, సీమాంధ్రుల కలలు నెరవేర్చేలా, మన ఆత్మగౌరవం చాటేలా ఉండాలని సీఎం చంద్రబాబు భావించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ సమదూరం పాటిస్తూ కృష్ణానది ఒడ్డున ఉన్న అమరావతి ప్రాంతాన్ని రాజధానిగా ప్రకటించారు. ఆ సమయంలో జగన్ కూడా అసెంబ్లీ సాక్షిగా అమరావతికి జై కొట్టారు. 30వేల ఎకరాల్లో బ్రహ్మాండమైన రాజధాని నిర్మించాలని ఓ సలహా కూడా ఇచ్చేశారు. అసలు సిసలు జగన్నాటకం 2019 ఎన్నికల ముందు నుంచి ప్రారంభమైంది. మొట్టమొదటిసారిగా అమరావతి రాజధానిపై తనకున్న చిత్తశు ద్ధిని జగన్ చాటి చెప్పేలా తాడేపల్లిలో పెద్ద ప్యాలెస్ కట్టుకుని, సతీసమేతంగా గృహ ప్రవేశం చేశారు. రాజధాని ప్రాంతంలో ఇదిగో నా ఇల్లు... నీ ఇల్లు ఎక్కడ చంద్రబాబూ? అని గట్టిగా నిలదీశారు. ఈ జగన్ గర్జన చూసి, ఆయనకు అమరావతిపై ఎంత ప్రేమో! అనుకున్నారు ప్రజలంతా. ఆ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ఊరూ వాడా తిరుగుతూ, తనకు ఒక్క ఛాన్స్ ఇస్తే అమరావతిని వాషింగ్టన్ డీసీగా అభివృద్ధి చేస్తానని చెప్పుకొచ్చారు. చెప్పడమే కాదు వైసీపీ భజన మండలి చేత కూడా చెప్పించారు. తర్వాత అధికారం మారి జగన్ జమానా ప్రారంభం కాగానే ఆయన నిజస్వరూపం బయటపడింది. అమరావతికి ఒక రాజధాని అయితే బాగుండదు, మూడు రాజధానులుండాలని అదే అసెంబ్లీ సాక్షిగా భారీ ప్రకటన చేశారు. ఆ ప్రకటనతో తొలిసారి జగన్ చంచల స్వభావం ప్రజలకు అర్థమైంది. ఆనాడు జగన్ బుర్ర నుంచి పురుడుపోసుకున్న మూడు రాజధానుల కాన్సెప్ట్‌తో నవ్యాంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండాపోయింది. మీ రాజధాని ఏదీ? అంటే సమాధానం చెప్పుకోలేక ఆంధ్రప్రదేశ్ ప్రజలు కుమిలిపోయారు. సమయం రానే వచ్చింది. 151 సీట్లు ఇచ్చిన అదే ప్రజలు 11 సీట్లకు వైసీపీని పరిమితం చేశారు. చివరకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా మూలన కూర్చోబెట్టారు. మరో నాయకుడైతే ఎందుకీ పరాభవం అని బేరీజు వేసుకుని, ప్రజల అభీష్టానికి అనుగుణంగా నడుచుకునేవాడు. కానీ, ఇక్కడ ఉన్నది జగన్! విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు భవిష్యత్తులోనూ అమరావతికి ఎవరి నుంచీ ముఖ్యంగా, జగన్ నుంచి ముప్పు లేకుండా ఉండేలా కేంద్ర ప్రభుత్వ సాయంతో చట్టబద్ధత కల్పించారు. ప్రధాని మోదీ సాయంతో పార్లమెంట్ రెండు సభల్లోనూ అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం లభించేలా చూశారు. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్రశాంతంగా ఉండడం చూసి ఓర్వలేని జగన్ మరో కొత్త రాజధాని బాంబు పేల్చారు. ‘మావిగన్’ పేరుతో రాజధానిని నిర్మించాలని సూచించారు. సూచించడమే కాదు, తన మీడియాలో పేజీలకు పేజీలు కథనాలు రాయిస్తున్నారు. జగన్ పైశాచికత్వం చూసి ప్రజలు మరోసారి షాకయ్యారు. చివరికి వైసీపీ నాయకులు సైతం ‘మాకు ఇదేం ఖర్మరా నాయనా?’ అనుకుంటూ తమ నాయకుడికి సరైన వైద్యమందించాలని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో జగన్ మాట మార్చినట్లు మరెవరూ మార్చి ఉండరు. ఒకసారి ఉమ్మడి రాజధాని హైదరాబాద్ కదా, అక్కడి నుంచి పాలన చేస్తే సరిపోతుంది అన్నారు. మరోసారి గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ నుంచి పాలించొచ్చు కదా అన్నారు. ఇంకోసారి ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అన్నారు.

దేశానికి రాజధాని ఉంటే రాష్ట్రానికి అవసరమా? అని రాజ్యాంగ నిపుణులు సైతం నోరెళ్లబెట్టే స్టేట్‌మెంట్ ఇచ్చారు. మాట మార్చిన ప్రతిసారీ ఓ కొత్త రాజధానిని కనిపెడుతుంటారు. జగన్ ఒక్క రాజధాని విషయంలోనే కాదు, ఎన్నో విషయాల్లో మాట తప్పి, మడమ తిప్పేశారు. సంపూర్ణ మద్య నిషేధమని, ఏటా ఉద్యోగాల భర్తీ అని, సీపీఎస్ రద్దు అని, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తామని...

ఇలా ఆయా వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారు. జగన్ మాట తప్పిన సందర్భాలు చెప్పుకుంటూ పోతే రోజులు చాలవు. ఇటువంటి చంచల స్వభావం కలిగిన, అవకాశవాదంతో వ్యవహరించే వారిని ఎంత దూరం పెడితే ఆ సమాజానికి, ఆ రాష్ట్రానికి అంత మేలు! ఇది రాష్ట్రంలోని అయిదు కోట్ల ప్రజలందరి మాట!

# హెచ్ ఎల్ బి మ్యాపింగ్ త్వరితంగా పూర్తి చేయాలి.

## కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.



హనుమకొండ జిల్లాలో త్వరలో చేపట్టనున్న జనగణన సంబంధించి గురు శుక్రవారాల్లో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ఐసీ హాలులో జనగణనకు సంబంధించి జిల్లాలో హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల తయారీ, మ్యాపింగ్ చేయడం గురించి తహసిల్దార్లకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జన గణనకు సంబంధించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ ల క్రియేషన్, మ్యాపింగ్ పై ఇప్పటికే అవగాహన కల్పించామని, మ్యాపింగ్ ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ ఓ రామ్ దయకర్ రెడ్డి, జనగణన అధికారి సతీష్, తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు

# కాల్పుల విరమణతో ప్రపంచ శాంతి

ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు. పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదిస్తారని, ఇరాన్ మళ్లీ పునర్ నిర్మాణ పనలు మొదలుపెడుతుందన్నారు. ఇక రాబోయే రోజుల్లో పశ్చిమాసియాలో స్వర్ణ యుగం ఉండబోతుందన్నారు. తనకు నమ్మకం ఉందన్నారు. రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని విక్టరీగా చెప్పుకున్నారు. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇండోనేషియా స్వాగతించింది. ఇరు దేశాలు సార్వభౌమత్వాన్ని గౌరవించాలని పేర్కొన్నది. దౌత్యం ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చు అని ఇండోనేషియా విదేశాంగ శాఖ ప్రతినిధి యెన్నె మివాంగ్‌కాంగ్ తెలిపారు.

# ట్రంప్,నెతన్యాహుల గర్వభంగం

# ఇరాన్ దే జయకేతనం.

ఫిబ్రవరి 28, 2026న, అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా సైనిక శక్తితో ఇరాన్ పై దాడి ప్రారంభిస్తూ, డొనాల్డ్ ట్రంప్ ప్రపంచానికి చేసిన వాగ్దానం ఇదీ: "మేము పూర్తి చేసిన తర్వాత, మీ ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోండి. అది మీదే" . ఇరాన్ ప్రజలు తమ పాలకులపై తిరుగుబాటు చేస్తారని, దాడి ముగిసే సమయానికి తెహ్రాన్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందని అతడి ఊహ. ఐదు వారాలు గడిచాయి. ఇరాన్ పై 10,000కి పైగా అమెరికన్ దాడులు, 15,000 ఇజ్రాయెల్ బాంబులు పడ్డాయి . కానీ ట్రంప్ ఊహించిన విప్లవం ఎక్కడా చోటుచేసుకోలేదు. బదులుగా, ఆ దాడులు మరింతగా ఇరాన్ జాతీయ ఐక్యతను పటిష్ఠం చేశాయి. రాబోయే ఎన్నికల్లో ట్రంప్ ఘోర పరాజయం ఖాయమనే వాదన కేవలం రాజకీయ అంచనా మాత్రమే కాదు, అది నేటికీ ప్రతిధ్వనిస్తున్న చారిత్రక వైఫల్యాన్ని సూచిస్తుంది. మొదటి నుంచీ ఈ యుద్ధం తీవ్రమైన వ్యూహాత్మక దురాలోచనపై నిర్మించబడింది. ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మొస్సాడ్, ఇరాన్ అంతర్గత అశాంతిని రెచ్చగొట్టడానికి "రెవోల్ట్–బేస్డ్" వ్యూహంపై భారీగా పందెం వేసింది . అత్యున్నత నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకున్న దాడులు ప్రజా తిరుగుబాటుకు ఉత్ప్రేరకంగా మారతాయని వారి విశ్వాసం. ఈ అంచనా ఎంత పొరబాటో ఇప్పుడు స్పష్టమవుతోంది. న్యూయార్క్ టైమ్స్ నివేదిక ప్రకారం, యుద్ధం ప్రారంభమైన మూడు వారాలకు, అమెరికన్, ఇజ్రాయెల్ బాంబులు నేలమీద పడుతుండగా ఇరాన్ ప్రజలు తమ నాయకత్వానికి వ్యతిరేకంగా తిరగబోరనే నిర్ణయాత్మక మూల్యాంకనాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ ట్రంప్ కు అందించింది . విదేశీ దాడులు, ముఖ్యంగా కుర్దిష్ విభేదాల మద్దతుతో కూడిన రెజిమ్ చేంజి ప్రయత్నాలు, ఇరాన్ లోపల అత్యంత అప్రియమైనవిగా మారాయని ఆ నివేదిక నొక్కి చెప్పింది. ఈ పొరపాటు అంచనాల ఫలితంగా, ఇప్పుడు యుద్ధ లక్ష్యాలు నిరంతరం మారుతున్నాయి. లాస్ ఏంజిల్స్ టైమ్స్ లోని ఒక కఠినమైన విశ్లేషణ ఇలా అంటోంది: "స్ట్రయిట్ ఆఫ్ హోర్ముజ్ గుండా పరిమితమైన ఓడల రాకపోకలను కూడా ట్రంప్ ఇరాన్ 'గౌరవ సూచన'గా అభివర్ణిస్తున్నారు... ఇది వ్యూహాత్మక స్పష్టత కాదు. ఇది ఒక ప్రభుత్వం విజయానికి గల ప్రమాణాలను తగ్గించుకుంటూ, భాషా వైభవంతో వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం" . ప్రారంభంలో ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ ను నిర్మూలించడం, రెజిమ్ మార్పు సాధించడం లక్ష్యాలుగా ఉన్నాయి. ఇప్పుడు, కొన్ని వంతెనలు కూల్చివేయడం, విద్యుత్ ప్లాంట్లను ధ్వంసం చేయడం వంటి వ్యూహాత్మక విజయాలు ప్రధానమయ్యాయి. అసలు రాజకీయ అంతిమ లక్ష్యం ఏమిటో ప్రశ్నించిన ప్రతిసారీ, ఆ లక్ష్యం మరింత కుంచించుకుపోతోంది. ట్రంప్ బెదిరింపుల్లోని విధ్వంసకర ఛాయను చూసిన ప్రపంచ మీడియా, ఆయన నిర్ణయాలను సవాల్ చేయడంలో వెనుకాడలేదు. ఏప్రిల్ 5న, ట్రంప్ తన ట్రూత్ సోషల్ అకౌంట్లో "ఓపెన్ ది ఫ్ ----- స్ట్రయిట్, యు క్రేజీ బా...ఆర్ , యూల్ బీ లివింగ్ ఇన్ హెల్" అంటూ అసభ్యకరమైన, మతదూషణ చేస్తూ పోస్ట్ చేశాడు . ఈ దాడికి ప్రతిగా, ఇరాన్ దౌత్య కార్యాలయాలు అద్భుతమైన తెలివైన వ్యంగ్యంతో స్పందించాయి. జింబాబ్వేలోని ఇరాన్ ఎంబసీ సింపుల్ గా "మేము తాళాలు పోగొట్టుకున్నాం" అని ట్వీట్ చేసింది . దక్షిణాఫ్రికా ఎంబసీ ఆ తమాషాను కొనసాగిస్తూ "కీ ఫ్లవర్ పాట్ కింద ఉంది" అని వ్యంగ్యంగా చెప్పింది. బల్గేరియా ఎంబసీ మాత్రం మరింత ముందుకెళ్లి, "ఎప్స్టీన్ ఫ్రెండ్స్ నీడ్ కీస్" అంటూ ట్రంప్ ఎప్స్టీన్ కేసుతో ఉన్న సంబంధాలను ప్రశ్నించింది . దక్షిణాఫ్రికా ఎంబసీ మరో అడుగు ముందుకేసి, ట్రంప్ మానసిక అస్థిరతను ప్రశ్నిస్తూ 25వ సవరణ, సెక్షన్ 4 ను అమెరికా అధికారులు పరిశీలించాలని సూచించింది . ప్రెసిడెంట్ పదవి నుండి తొలగింపుకు సంబంధించిన ఈ రాజ్యాంగ నిబంధనను ప్రతిపాదించడం ద్వారా, ఇరాన్ దౌత్యం ట్రంప్ ప్రవర్తన అమెరికా స్వంత చట్టాల ప్రకారమే ఆందోళనకరమని సూచించింది. ఈ యుద్ధంలో మరో పెద్ద ఓటమి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుదే. యుద్ధం ప్రారంభంలో 70 శాతం ఇజ్రాయెలీలు ఇరాన్ రెజిమ్ కూలిపోతుందని లేదా బలహీనపడుతుందని నమ్మారు. నేడు, ఆ సంఖ్య కేవలం 43.5 శాతానికి పడిపోయింది . ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ ను దెబ్బతీయగలమనే విశ్వాసం 62 శాతం నుండి 48 శాతానికి, బాలిస్టిక్ మిస్సైల్ ఆర్సెనిక్ ను నాశనం చేయగలమనే నమ్మకం 73 శాతం నుండి 57 శాతానికి పతనమైంది . ఇజ్రాయెల్ లోపలా నెతన్యాహుపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిపక్ష నాయకుడు యాయిర్ లాపిడ్, నెతన్యాహు ప్రసంగాన్ని 'అహంకారం'గా ఖండిస్తూ, "నెతన్యాహు వ్యూహాత్మక నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. అతడు కేవలం అసమర్థుడు" అని విమర్శించాడు . దీనికి తోడు, నెతన్యాహు ప్రభుత్వం యుద్ధ సమయంలోనూ తన రాజకీయ మనుగడ కోసం వివాదాస్పద బడ్జెట్ ను ఆమోదించుకుంది – అల్ట్రా–ఆర్థడాక్స్ మిత్రులకు నిధులు కేటాయిస్తూ, విద్య, ఆరోగ్య రంగాలపై కోతలు విధించింది. 15,000 మంది సైనికుల కొరతను అంగీకరిస్తున్న సైన్యానికి ఊరట కలిగించే బదులు, మతపరమైన మినహాయింపులను కొనసాగిస్తూ నెతన్యాహు ప్రభుత్వం మరింత విభేదాలను సృష్టిస్తోంది .

ట్రంప్ చేసిన అత్యంత విధ్వంసకరమైన, నేరపూరితమైన పని ఏమిటంటే, ఇరాన్ సంస్కృతి, వారసత్వ సంపదపై దాడి. మార్చి 29 నాటికి, అమెరికా – ఇజ్రాయెల్ దాడులలో కనీసం 131 చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలు ధ్వంసమయ్యాయని ఇరాన్ ప్రకటించింది . ట్రంప్ ప్రత్యక్షంగా "ఈ రాత్రే మొత్తం నాగరికత చనిపోతుంది" అని బెదిరించాడు . ఇది యుద్ధ నేరమే కాదు, మానవాళి మొత్తం మీద చేసిన దాడి. ఇరాన్ ఉపరాష్ట్రపతి మొహమ్మద్ రెజా ఆరెఫ్, ట్రంప్ బెదిరింపులకు చక్కని జవాబిస్తూ, "ఇరాన్ చరిత్రలో ఒక ఘట్టం మాత్రమే కాదు, ఇరాన్ స్వయంగా చరిత్ర. వేల సంవత్సరాలుగా దుష్టశక్తుల తుఫానులు, భ్రమలను తట్టుకున్న నాగరికత ట్రంప్ రాళ్లయుగపు వాక్చాతుర్యం ముందు వణకదు" అని ప్రతిఘటించాడు . ఇరాన్ చరిత్రను రాతి యుగంలో కి నెట్టేస్తాననే బెదిరింపు, వాస్తవానికి కోల్పోయింది. అమెరికా పరువును నేలమట్టం చేసింది. 10,000 దాడులు, అనేక టన్నుల విలువైన మందుగుండు సామగ్రిని వృథా చేసుకుని, అంతర్జాతీయ వ్యవస్థలో తన నైతిక అధికారాన్ని .మానిలా టైమ్స్ లోని ఒక విశ్లేషణ ప్రకారం,

ఈ యుద్ధం "స్ట్రాటజిక్ ఆటోనమీ" అవసరాన్ని నొక్కిచెబుతుంది. అమెరికా స్వంత ప్రాధాన్యతలు అకస్మాత్తుగా మారవచ్చు, దాని 'ఐరన్ డ్ కమిట్మెంట్లు' కూడా రాత్రిరాత్రికే బలహీనపడవచ్చు . ఉక్రెయిన్, ఇప్పుడు ఇరాన్ – రెండు ఫ్రంట్లలోను మందుగుండు సామగ్రిని వినియోగించుకున్న అమెరికా, దక్షిణ చైనా సముద్రంలో మరో సంక్షోభాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని కోల్పోయిందని ఆ విశ్లేషణ హెచ్చరిస్తుంది .

చివరిగా, డొనాల్డ్ ట్రంప్ ప్రతిరోజూ చేస్తున్న అబద్ధాలు, మాట తప్పడం, చివరకు ఇరాన్ నాగరికతను ఒక రోజులో నాశనం చేస్తానన్న బెదిరింపులు – ఇవన్నీ ఇప్పుడు చరిత్ర పుటలలో ఒక పాఠంగా మారిపోయాయి. ఆ బెదిరింపులు తోకముడిచాయి. రాబోయే ఎన్నికల్లో ట్రంప్ ఘోరంగా ఓడిపోవడం ఖాయమనే విశ్లేషణ కేవలం రాజకీయ ఊహాగానం కాదు; ఇది వ్యూహాత్మక వైఫల్యం, నైతిక పతనం, ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న విరక్తి యొక్క సహజ పర్యవసానం. అమెరికా పరువు పోయింది. ట్రంప్ పరువు పోయింది. నెతన్యాహు పరువు ప్రతిష్టలు పోయాయి. కానీ అన్నిటికంటే ముఖ్యంగా, ఒక నాగరికతను రాతి యుగంలోకి నెట్టేస్తానన్న అహంకారం, ఆ నాగరికత ముందు తలవంచుకోవడం – ఇదే ఈ యుద్ధం యొక్క నిజమైన చరమగీతం.

# ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

అమెరికా–ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదిం చడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్దంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో–ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని–20 శాతం మాత్రమే హోర్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు–డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

# అవసరం తీరితే..

# అనుబంధం ముగిసినట్టేనా...?

మనిషి సంఘజీవి. పుట్టుకతోనే ఏదో ఒక పేగుబంధంతో ఈ లోకంలోకి అడుగుపెడతాడు. మనిషి జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా, ఎన్ని అంతస్తులు కట్టినా, కడవరకు మిగిలే అసలైన సంపద అతని సంబంధ బాంధవ్యాలే. అయితే, రంగులమయమైన ఈ ఆధునిక జీవన గమనంలో ఆ పవిత్రమైన బంధాలు ఏ తీరానికి చేరుతున్నాయి? అవి స్వచ్ఛమైన అనురాగానికి నిలయాలుగా మారుతున్నాయా, లేక కేవలం స్వార్థపూరిత అవసరాల ముసుగులో సాగుతున్న వ్యాపార ఒప్పందాలు గా మిగిలిపోతున్నాయా? ఈ సంక్లిష్టమైన ప్రశ్నకు సమాధానం వెతకడానికి, గత దశాబ్ద కాలంగా మానవ సంబంధాల లోతుపాతులను క్షుణ్ణంగా విశ్లేషణ చేద్దాం , ప్రతి మనిషి మరొకరితో ముడిపడటానికి ఏదో ఒక కారణం ఉంటుంది. ప్రతి సంబంధం వెనుక ఒక అవసరం దాగి ఉంటుంది.అది మానసికమైన తోడు కావచ్చు, ఆర్థికమైన అండ కావచ్చు, లేదా సమాజంలో ఒక హోదా కోసం పడే తపన కావచ్చు. ఆ అవసరం తీరిన తర్వాత ఆ బంధం ఏ మలుపు తిరుగుతుందో గమనిస్తే, ఆ వ్యక్తికి మీపై ఉన్న నిజమైన గౌరవం ఏంటో అర్థమవుతుంది, ఈ మాట వినడానికి కాస్త చేదుగా, కఠినంగా అనిపించినా, నేటి సమాజంలో ఇది నగ్న సత్యం.మనం చిన్నప్పుడు పంచుకున్న స్నేహాలు ఎంతో కల్మషం లేకుండా ఉండేవి. అక్కడ కేవలం ఆటలు, నవ్వులు, చిలిపి పనులు తప్ప మరే ఇతర లెక్కలు ఉండేవి కావు. కానీ వయసు పెరిగేకొద్దీ, మన పరిచయాల చుట్టూ ఉద్దేశం అనే ఒక సాలెగూడు అల్లుకుపోతోంది. ఉద్యోగంలో ఎదగడానికి కొందరు, వ్యాపార ప్రయోజనాల కోసం మరికొందరు, సామాజిక గుర్తింపు కోసం ఇంకొందరుఇలా ప్రతి ఒక్కరూ ఒక అవసరాల వలయంలో చిక్కుకుపోతున్నారు.అవసరం తీరిన తర్వాత కూడా నీ పక్కన నిలబడే వ్యక్తే నీ నిజమైన బంధువు. మిగిలిన వారందరూ కేవలం నీ జీవిత ప్రయాణంలో తారసపడే ప్రయాణికులు మాత్రమే. మనుషులు తమ సంబంధాలను ప్రధానంగా మూడు రకాలుగా నిర్మించుకుంటారు అవి త్యాగపూరిత సంబంధాలు ,(+అజవతీం) అనగా ఇక్కడ ఇచ్చేవాడు ఏమీ ఆశించడు. ఎదుటివారి సంతోషంలోనే తన తృప్తిని వెతుక్కుంటాడు. ఇది అత్యున్నతమైన ప్రేమకు నిదర్శనం.ప్రయోజన సంబంధాలు (ఖుసవతీం) ఈ వర్గంలోని వారు ఎప్పుడూ నాకు ఏమి వస్తుంది? అనే కోణంలోనే ఆలోచిస్తారు. అవసరం ఉన్నంత కాలం ప్రాణ స్నేహితుల్లా నటించి, పని పూర్తవ్వగానే ముఖం చాటేస్తారు.సమతుల్య సంబంధాలు (జు×ఎష్ఘుఅస్త్రవతీం) ఇచ్చుపుచ్చుకోవడాల మీద ఆధారపడే బంధాలివి. నేటి సమాజంలో అత్యధిక సంబంధాలు ఈ పునాది మీదనే నడుస్తున్నాయి.మనం టెక్నాలజీ యుగంలో ఉన్నాం. వేలమంది ఫేస్‌బుక్ ఫ్రెండ్స్, ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లు మనకు ఉండవచ్చు. కానీ, మన కన్నీటిని తుడిచే ఒక్క చేయి కూడా దొరకని పరిస్థితి నేడు నెలకొంది. రామ దీనిని డిజిటల్ ఒంటరితనం అని పిలుస్తారు. మన ప్రొఫైల్ పిక్చర్‌కు లైకులు వందల్లో వస్తున్నాయి కానీ, మన మనసును వెలిగించే మనుషులు మాత్రం కనుమరుగవుతున్నారు. వర్చువల్ ప్రపంచంలో మనం ఎంత దగ్గరవుతున్నామో, వ్యక్తిగత జీవితంలో అంత దూరమవుతున్నాం.ముఖ్యంగా కార్యాలయాల్లో ఈ ధోరణి మరీ ఎక్కువ. ఒక సర్వేలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు 78% మంది ఉద్యోగులు తమ సహోద్యోగులతో సంబంధాలను కేవలం పని వరకు మాత్రమే పరిమితం చేస్తున్నట్లు అంగీకరించారు. ఇది ఒక రకంగా సహజమే కావచ్చు, కానీ మనిషి కేవలం యంత్రం కాదు కదా! వృత్తిపరమైన పరిచయాలను కూడా ఒక మంచి అనుబంధంగా మార్చుకోగలిగితేనే ఆ పనిలో సంతృప్తి ఉంటుంది, అవసరం అనేది ఒక సంబంధానికి విత్తనం వేస్తుంది, కానీ ఆ మొక్కను పెంచాల్సింది మాత్రం ప్రేమే. నేటి కాలంలో 68% మంది తమ స్నేహితులు స్వార్థం కోసం మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కష్టకాలంలోనూ, అవసరాలు తీరిన తర్వాత కూడా నిలిచి ఉండేదే అసలైన బంధం.కుటుంబం లో ఎన్ని స్వార్థాలు ఉన్నా, కుటుంబ సంబంధాలలో మాత్రం ఇప్పటికీ ప్రేమ వాటానే ఎక్కువగా ఉంది.ఎన్ని మార్పులు వచ్చినా, కుటుంబ వ్యవస్థలో ఇంకా కొంత ఆత్మీయత మిగిలే వుంది తల్లి తన బిడ్డకు చేసే సేవలో ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఆశించదు. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల మధ్య ఉండే అనుబంధం చాలాసార్లు ఆర్థిక ప్రయోజనాలకు అతీతంగా ఉంటుంది. అయితే.

నేటి కాలంలో చాలా వివాహాలు ఒక ఒప్పందంలా మారిపోయాయి. ఆర్థిక భద్రత లేదా సామాజిక గౌరవం కోసం ఇద్దరు వ్యక్తులు కలిసి ఉంటున్నారు. ఎప్పుడైతే ఆ అవసరాలు దెబ్బతింటాయో, అప్పుడే విడాకుల ఆలోచనలు మొదలవుతున్నాయి.బంధాలను పటిష్టం చేసుకోవడానికి కొన్ని అద్భుతమైన మార్గాలను అనుసరించాలి .ఆత్మపరిశీలన తో మీరు ఒక వ్యక్తితో ఎందుకు స్నేహం చేస్తున్నారో మీ మనసును నిలదీసి అడగండి. ఆ బంధం వెనుక ఏదైనా స్వార్థం ఉంటే, దాన్ని ముందే సరిదిద్దుకోండి. మీ అవసరాలను ఎదుటివారి దగ్గర దాచకండి. పారదర్శకత ఉన్న చోట అపార్థాలకు తావుండదు.ఎదుటివారు మీకోసం ఏం చేస్తున్నారోలెక్కలు వేయడం ఆపి, మీరు వారికి ఎంతవరకు తోడుగా ఉంటున్నారో ఆలోచించండి.జీవితం అనేది ఒక నిరంతర పరీక్ష. ఇందులో ప్రతి సంబంధం ఒక క్లిష్టమైన ప్రశ్నపత్రం లాంటిది. అవసరం అనే ప్రశ్నపత్రంపై, ప్రేమ అనే సమాధానం రాయగలిగిన రోజే మీరు జీవితంలో విజేతగా నిలుస్తారు.మనం మనుషుల కోసం బతకాలి, వస్తువుల కోసం కాదు. అవసరాలు తీర్చుకోవడానికి మనుషులను వాడుకోవడం కాకుండా, మనుషుల కోసం అవసరాలను త్యాగం చేసే గుణాన్ని అలవరుచుకోవాలి. ఇప్పటికైనా మేల్కొందాం, మన సంబంధాలలో స్వార్థపు పొరలను తొలగించి, స్వచ్ఛమైన ఆత్మీయతను నింపుకుందాం. ఎందుకంటే, ఆఖరికి మనం వెంట తీసుకెళ్ళేది కేవలం ఆ మధుర జ్ఞాపకాలను మాత్రమే!

# ఇరాన్‌తో యుద్ధానికి పక్షం విరామం

### 15 రోజుల సీజ్‌ఫైర్ ప్రకటించిన ట్రంప్

### హర్మూజ్‌పై సుంకాలు విధింపును సమర్థించుకున్న ఇరాన్

గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

ఇరాన్ –అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్

విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది.

టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే

అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com